నేటి దినపత్రిక
సూర్య
బుధవారం 14 ఫిబ్రవరి 2024 పేజీలు 10
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్

# పూర్తిస్థాయి ఓటింగ్‌కు

## యువత బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలి



ప్రజాస్వామ్య పరిరక్షణకు నైతిక విలువలతో కూడిన ఓటింగ్ కీలకం

స్వీప్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

వివరాలు 2లో...

# నేటి నుంచీ ఉద్యమబాటే...

వివరాలు 2లో

- సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం ఆగదు
- ఇప్పటివరకు ప్రభుత్వానికి సహకరించాం...సమయమిచ్చాం
- వాయిదాల మీద వాయిదాలే తప్ప సమస్యలు పరిష్కారం కాలేదు
- తాజా సమావేశంలో కూడా వాయిదాలే
- గత 5 దశాబ్దాల కాలంలో ఇటువంటి పరిస్థితి ఏ ప్రభుత్వంలోనూ లేదు : ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షులు విద్యాసాగర్

# సీఎం సభను విజయవంతం చేద్దాం

15న ఫిరంగిపురం మండలం రేపూడిలో సీఎం సభ

వాలంటీర్లకు వందనం సభ నిర్వహణ

● 2లో..





దర్శించండి.. ఆహ్వానం తరించండి

దేవాదాయ ధర్మాదాయ శాఖ - చల్లపల్లి ఎస్టేట్ దేవాలయములు

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల దేవస్థానము

మోపిదేవి, కృష్ణాజిల్లా, ఫోన్ నెం : 08671- 257240

శ్రీవల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణేశ్వర స్వామి వారి వార్షిక బ్రహోత్సవములు అత్యంత వైభవముగా జరుపుటకు శ్రీ స్వామి వారి అనుజ్ఞ అయినది. కావున యావన్మంది భక్తులు బ్రహోత్సవములలో శ్రీ స్వామివారిని అమ్మవార్లను దర్శించి శ్రీ స్వామి అనుగ్రహ పాత్రులు కాగోరుచున్నాము.

శ్రీ స్వామి కళ్యాణం ది.14.02.2024 బుధవారం
శ్రీ స్వామి వారి రథోత్సవం ది.15.02.2024 గురువారం

ఆహ్వానించువారు

అనువంశిక ధర్మకర్తలు
చల్లపల్లి రాజవంశీలు

యన్.యస్.చక్రధరరావు
సహాయ కమీషనరు & కార్యనిర్వహణాధికారి (ఎఫ్.ఏ.సీ)
వైదిక మరియు పరిపాలన సిబ్బంది.



డా॥ పి. చంద్రశేఖర్
MSc. (Ag). PhD
మేనేజింగ్ డైరెక్టర్



Happy BIRTH DAY

రైతు జనబాంధవులు, యువనాయకులు
వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

శ్రీ తులసి ధర్మచరణ్ MBA గారికి

జన్మదిన శుభాకాంక్షలు

వేద సీడ్స్ మేనేజ్‌మెంట్ & స్టాఫ్

(మొదటిపేజీ తరువాయి)



# సీఎం సభను విజయవంతం చేద్దాం

### 15న ఫిరంగిపురం మండలం రేపూడిలో సీఎం సభ

### వాలంటీర్లకు వందనం సభ నిర్వహణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 15 న ఫిరంగిపురం మండలం రేపూడి గ్రామం వద్ద జరిగే వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొంటున్నం దున అధికారులు సమన్వయంతో కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి సూచించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్ తో కలసి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై వెబ్ ఎక్స్ ద్వారా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి రేపూడి గ్రామంలో వాలంటీర్లకు వందనం రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో పాల్గొంటున్నందున పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. బహిరంగ సభ, గ్యాలరీ లో విధులు కేటాయించిన అధికారులు వేసవి కాలం దృష్ట్యా సభకు వచ్చిన వారికి అవసరమైన మంచినీరు సిద్దంగా ఉంచుకొని సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. పారిశుధ్యం, వాహనాల పార్కింగ్ వంటి ఏర్పాట్లు చక్కగా చేయాలన్నారు. వాలంటీర్లు గంట ముందుగానే గ్యాలరీలకు చేరుకునేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. బహిరంగ సభకు వచ్చిన ప్రజలు వెళ్ళే వరకు జిల్లా స్థాయి అధికారులను సమన్వయం చేసుకొని మండలస్థాయి అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ లో కలక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుండి సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, డీఆర్ఓ పెద్ది రోజా, డిప్యూటీ కలెక్టర్ కె. స్వాతి పాల్గొన్నారు.

# పూర్తిస్థాయి ఓటింగ్‌కు యువత బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలి





**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ విలువైన ఓటు హక్కు వినియోగించుకునేలా చేయడంలో యువతే బ్రాండ్అంబాసిడర్లుగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. త్వరలో సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఓటర్లను చైతన్యపరచడం-భాగస్వామ్యం చేయడం (స్వీప్) కార్యక్రమం మంగళవారం విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు నైతిక విలువలతో కూడిన ఓటింగ్ కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని.. తమ కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల్లోని వారిని కూడా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. గత ఎన్నికల్లో ఎన్టీఆర్ జిల్లాలో మిగిలిన నియోజకవర్గాలతో పోల్చితే విజయవాడ అర్బన్ నియోజకవర్గాల్లో తక్కువ పోలింగ్ శాతం నమోదైందని.. ఈ నేపథ్యంలో విజయవాడ అర్బన్‌లో 84 శాతానికి పైగా పోలింగ్ శాతం పెంచేందుకు వినూత్న స్వీప్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. జిల్లాలో యువ ఓటర్ల నమోదుకు విద్యా సంస్థల భాగస్వామ్యంతో ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టినట్లు తెలిపారు. ఓటు, పోలింగ్ స్టేషన్ వివరాలను తెలుసు కునేందుకు వీలుగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ (వీఐఎస్)లు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ డిల్లీరావు వెల్లడించారు. అన్ని వర్గాల వారూ ప్రజాస్వామ్య స్ఫూర్తితో బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకునేలా సమ్మిళిత ఎన్నికల నిర్వహణ దిశగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. మొదటిసారిగా ఓటు పొందిన యువతకు ఉపయోగపడేలా కలెక్టర్ డిల్లీరావు స్వయంగా.. ఈవీఎంకు సంబంధించి బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్ గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఫిర్యాదు చేసేందుకు ఉపయోగపడే సి-విజిల్‌తో పాటు ఓటర్ హెల్ప్ లైన్ తదితర ఆన్‌లైన్ వేదికలు, ఫారం-6, 7, 8ల ప్రయోజనం గురించి తెలియజేశారు. కొత్తగా ఓటు నమోదుకు వీలుకల్పించే ఫారం-6లను అధికారులతో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి యు.శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ప్రత్యేక కృషి కారణంగా అర్హులైన యువ ఓటర్లను ఓటు నమోదు చేసుకునేలా పెద్దఎత్తున ప్రోత్సహించడం జరిగిందని.. ఇది మంచి ఫలితాలు ఇచ్చినట్లు తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకునే విధానంపైనా ఈవీఎంలతో అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. గతంలో తక్కువ పోలింగ్ శాతం నమోదైన ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల డైరెక్టర్ టి.విజయలక్ష్మి ఓటు హక్కు ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో దేవినేని సీతారావమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు దేవినేని మధుసూదనరావు.. మనం ఓటు వేద్దాం.. మన భవిష్యత్తు ను తీర్చిదిద్దుకుందాం అంటూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎస్వీ రవీంద్రనాథ్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి నుంచీ ఉద్యమబాటే...

### సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం ఆగదు...

### ఇప్పటివరకు ప్రభుత్వానికి సహకరించాం... సమయమిచ్చాం

### వాయిదాల మీద వాయిదాలే తప్ప సమస్యలు పరిష్కారం కాలేదు

### తాజా సమావేశంలో కూడా వాయిదాలే..

### గత 5 దశాబ్దాల కాలంలో ఇటువంటి పరిస్థితి ఏ ప్రభుత్వంలోనూ లేదు

### ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ. విద్యాసాగర్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగులకు న్యాయంగా రావాల్సిన బకాయిలను సత్వరమే చెల్లించాలని, ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని గత నాలుగేళ్లుగా ప్రభుత్వానికి వివిధ రూపాల్లో విజ్ఞప్తి చేశాం. కానీ మాతో సమావేశం అయిన ప్రతీసారీ వాయిదాలే తప్ప పురోగతి లేదు. ఇకనుంచి మా ఉద్యోగ వర్గాల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం చేసేందుకే సిద్ధమయ్యామని ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ అన్నారు. గాంధీనగర్ లోని ఎన్జీవో భవన్లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వల్ల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్ల సాధన కోసం మా పోరాటం కొనసాగుతుందన్నారు. గతంలో ప్రకటించిన ఉద్యమ కార్యాచరణ యధావిధిగా కొనసాగుతుందన్నారు. ఇందులో భాగంగా బుధవారం నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరవుతామన్నారు. తహసిల్దారు, సబ్ కలెక్టర్, కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పణ, 15, 16 తేదీల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి మధ్యాహ్నం భోజన విరామ సమయంలో తాలూకా కేంద్రాలు, పాఠశాలల్లో నిరసన కార్యక్రమాలు, 17వ తేదీన తాలూకా కేంద్రాల్లో ర్యాలీలు, ధర్నా చేపట్టడం, 20వ తేదీన జిల్లా కలెక్టరేట్ల వద్ద ర్యాలీ, ధర్నా నిర్వహణ, 21 నుంచి 24 వరకు రాష్ట్ర నాయకులు అన్ని జిల్లాల్లో పర్యటించి 27వ తేదీన చేపట్టనున్న "చలో విజయవాడ"కు ఉద్యోగులను సిద్ధం చేస్తామని చెప్పారు. ఈసారి జరిగే ఉద్యమం ద్వారా ఇప్పటివరకు అపరిష్కృతంగా ఉన్న అన్ని సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు విశ్రమించేది లేదన్నారు. ప్రభుత్వం చర్చలకు పిలిచిన ప్రతిసారి కేవలం మాటలే తప్ప ఒక్క సమస్యను కూడా సంపూర్ణంగా పరిష్కరించలేదన్నారు. తాజాగా మంత్రుల బృందంతో జరిగిన సమావేశంలో కూడా బృందంలోని మంత్రులు కొత్త వాయిదాలు కోరారే గాని పాత వాయిదాల గురించి ప్రస్తావన లేకుండా మాట్లాడటం వల్ల ఉద్యోగులకు ఒరిగిందేమీ లేదన్నారు. ఉద్యోగులు కూడా గొంతెమ్మకోరికలేమీ కోరడం లేదన్నారు. ఏ ప్రభుత్వంలోనూ లేని విధంగా ఈ ప్రభుత్వం 11 సార్లు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాలు నిర్వహించింది. కానీ ఉద్యోగులకు ఎటువంటి ప్రయోజనం లేని చర్చలను ఎన్నిసార్లు జరిపినా నిష్ఫలమన్నారు. నిన్న జరిగిన సమావేశంలో కూడా ఉద్యోగుల సొమ్ము ప్రభుత్వం వద్ద ఎంతుందో కూడా తెలియని అయోమయ స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. మా డీఏలు, పీఆర్సీ మాట దేవుడెరుగు..కనీసం మా జిపిఎఫ్ నిధులు ఎంత పెండింగ్ ఉన్నాయన్నది తెలపడం లేదన్నారు. ఉద్యోగ సంఘాల లెక్క ప్రకారం డీఏ బకాయిలు 8 వేల కోట్లు, పీఆర్సీ ఎరియర్స్ 7 వేల కోట్లు ఉన్నాయి. ఉన్నాయని ప్రభుత్వానికి గణాంకాలు వివరించా మన్నారు.

ఉద్యోగులకు హక్కుగా రావలసిన డి ఎ బకాయిలను గత ఐదేళ్లలో ఒక్క డీఏ బకాయి కూడా ఉద్యోగుల ఖాతాలో జమ చేయలేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగుల జీతభత్యాల కోసం ప్రకటించే పి ఆర్ సి లో కూడా ఉద్యోగులకు అన్యాయం చేసిన చరిత్ర స్వాతంత్రానంతరం ఏ రాష్ట్రంలోనూ లేదన్నారు. ప్రతి పి ఆర్ సి లోను సాధారణంగా జీతభత్యాల పెంపు ఉంటుందన్నారు. కానీ ఈ ప్రభుత్వం మాత్రం పెంచకపోగా తగ్గించిందని వివరించారు. రాష్ట్రంలోని ఉద్యోగులు, పెన్షనర్లు, ఉపాధ్యాయుల కు వలసిన బకాయిల సొమ్ము సుమారు 25 వేల కోట్ల రూపాయలు పైబడి రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉందన్నారు. తమ కుటుంబ అవసరాల కోసం ఉద్యోగులు లోన్స్ పెడితే తమకు సమయానికి డబ్బు చేతికందటం లేదని వివరించారు. ఇటువంటి దుస్థితి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొన్న చరిత్ర గతంలో ఇప్పుడు లేదన్నారు. తమ డబ్బులకు ట్రస్టీగా వ్యవహరించాల్సిన ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించడం బాధాకరమన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లు, ఉపాధ్యాయులు తమ ఆరోగ్య అవసరాల కోసం ప్రతినెల చెల్లిస్తున్న వైద్య బీమా డబ్బులు సైతం ప్రభుత్వం ఆసుపత్రుల ఖాతాలకు జమ చేయకపోవడంతో ఆస్పత్రి యాజమాన్యాలు తమ అనారోగ్య సమస్యల సమయంలో వైద్యం చేసేందుకు నిరాకరిస్తున్నాయన్నారు. డిఏ తదితర బకాయిలు ఒక్కో ఉద్యోగికి కనీసం మూడు నుంచి నాలుగు లక్షల రూపాయల వరకు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. సరెండర్ లీవ్ ల సొమ్ములు కూడా ప్రభుత్వం తనవద్దే ఉంచుకొని గత మూడు సంవత్సరాలుగా చెల్లించకుండా ఉద్యోగులను ఇబ్బంది పెడుతోంద న్నారు. 8 వేల కోట్లకు పైగా సరెండర్ లీవుల డబ్బులు ప్రభుత్వం వద్ద ఉన్నాయన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ వేగవంతం చేయాలని ప్రభుత్వానికి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశామన్నారు. ఈ అంశంలో ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సంవత్సరాలు గడుస్తున్నాయే తప్ప ఒక్క ఉద్యోగికి కూడా బకాయిలు చెల్లించలేదన్నారు. ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం వెయ్యి కోట్ల పైగా సొమ్ము గవర్నమెంట్ లైఫ్ ఇన్సూరెన్స్ కి ఉద్యోగులు చెల్లిస్తున్నప్పటికీ, సుమారు పదివేల కోట్ల మూలధనం ప్రభుత్వం దగ్గర ఉన్నప్పటికీ, ప్రభుత్వానికి ఒక్క పైసా కంట్రీ బ్యూషన్ లేకపోయినప్పటికీ.ఎ పి జి ఎల్ ఐ రుణాలు గాని, రిటైర్ అయితే చెల్లించడం గాని, చనిపోతే చెల్లించడం కానీ జరగటం లేదన్నారు. ఇంతకుమించిన విషయం ఏమిటంటే గవర్నమెంట్ లైఫ్ ఇన్సూరెన్స్ కు సంబంధించిన పోర్టల్



కూడా గత ఆరునెలల కాలంగా మూసివేయటం శోచనీయమన్నారు. దీనివల్ల కనీసం లోన్లుగానీ, కొత్త బాండ్లు గానీ రిటైర్మెంట్ విషయంలో గానీ అప్లికేషన్ పెట్టుకోవడానికి కూడా సదుపాయం లేదని తెలిపారు. రిటైరైన ఉద్యోగికి జిపిఎఫ్ సొమ్ము కూడా చెల్లించక పోవడం వల్ల రిటైర్ అయిన ఉద్యోగులు తమ తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితులను అధిగమించలేక తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిల విషయం ఒక అంశం అయితే, ప్రతినెల నిర్ణీత సమయానికి జీతాలు, పెన్షన్ వచ్చే పరిస్థితి లేదన్నారు.

కేంద్రం ప్రతి 6 నెలలకు కొత్త డీఏ ప్రకటిస్తుంటే, రాష్ట్రప్రభుత్వం కనీసం పాత డిఏలను కూడా ఉద్యోగులకు చెల్లించలేక పోతోందన్నారు.. సి పి ఎస్ కు ఉద్యోగుల నుంచి 10% మినహాయిస్తున్న ప్రభుత్వం, మరియొక 10 శాతం తమ వాటా కింద చెల్లించాలని, ఈ రెండిటినీ ప్రాన్ ఎకౌంట్కి జత చేయాల్సింది ఉండగా, కనీసం సిపిఎస్ ఉద్యోగులు కడుతున్న 10% అమౌంట్ కూడా సంవత్సర కాలంగా జమ చేయడం లేదన్నారు. సిపిఎస్ రద్దు చేసి, ఓపిఎస్ పునరుద్ధరిస్తారని మాట ఇచ్చిన ప్రభుత్వం దానికి కట్టుబడక పోవటం శోచనీయమని చెప్పారు. 12వ పిఆర్సికి కమిషనర్ ని అపాయింట్ చేసినప్పటికీ గత ఎనిమిది నెలలుగా ఒక్క అడుగు కూడా ముందుకు పడని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మధ్యంతర భృతి రిలీఫ్ ను వెంటనే చెల్లించాల్సిన అవసరం ఉందన్నారు. ఇటువంటి ఇబ్బందికర పరిస్థితుల్లోనే ఉద్యోగ సంఘాలు ఉద్యమ బాటను ఎంచుకున్నాయన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మనోభావాలను దృ ష్టిలో పెట్టుకుని తలపెట్టిన ఈ ఉద్యమం గతంలో ఉద్యోగ సంఘాలు నిర్వహిం చిన పోరాటాలకు ఏ మాత్రం తగ్గకుండా ఉంటుందన్నారు. సమావేశంలో జిల్లా జేఏసీ కన్వీనర్ ఎండి ఇక్బాల్, ఉపాధ్యాయ సంఘాల నుంచి యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, ఎ పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఖాసిం, ఎన్టీఆర్ జిల్లా ఎస్టియు అధ్యక్షులు ఎస్.కె ఇమ్రాన్ సాహెబ్, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దాలి నాయుడు, విష్ణువర్ధన్ పబ్లిక్ సెక్టార్ ఉద్యోగుల సంఘం చైర్మన్ ఎ. సాంబశివరావు, ఐటిఐ ఉద్యోగుల అసోసియేషన్ ఉపాధ్యక్షులు కిషోర్ బాబు, గ్రామ సచివాలయ ఉద్యోగుల సంఘం నాయకులు శశిధర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సతీష్ కుమార్.వైస్ ప్రెసిడెంట్ రమణ, విజయ వాడ నగర శాఖ కార్యదర్శి సంపత్ కుమార్, మధుసూదనరావు, మహిళా కార్యదర్శి కె.శివ లీల ఏపీ జేఏసీలోని వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నాఫ్కాబ్ డైరెక్టర్‌గా విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ చలసాని రాఘవేంద్రరావు ఎన్నిక





**విజయవాడ, మేజర్ న్యూస్ :** అర్బన్ బ్యాంకులు, క్రెడిట్ సొసైటీల జాతీయ సమాఖ్య (నాఫ్కాబ్-నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్స్ అండ్ క్రెడిట్ సొసైటీస్) డైరెక్టర్‌గా ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ చలసాని రాఘవేంద్రరావు ఎన్నికయ్యారు. న్యూఢిల్లీలోని నేషనల్ కో-ఆపరేటివ్ యూనియన్ ఆడిటోరియంలో సోమవారం అత్యంత ఉత్కంఠభరితంగా జరిగిన ఎన్నికల్లో రాఘవేంద్రరావు 211 ఓట్లు సాధించారు. నాఫ్కాబ్కు మొత్తం వివిధ కేటగిరీల నుంచి 19 మంది డైరెక్టర్లు ఎన్నిక కావాల్సి వుండగా, ఇప్పటికే 12 మంది ఏకగ్రీవమయ్యారు. అర్బన్ బ్యాంకులకు కేటాయించిన 7 స్థానాలకు ప్రత్యక్షంగా ఎన్నిక జరిగింది. జాతీయ సమాఖ్య మార్గదర్శకులు ఛైర్మన్ ఎమిరిటస్, కర్నాటక రాష్ట్ర న్యాయశాఖ మంత్రి హెచ్.కె. పాటిల్, నాఫ్కాబ్ ప్రస్తుత అధ్యక్షులు జ్యోతేంద్రభాయి మెహతా నాయకత్వంలో దేశంలో వివిధ రాష్ట్రాల ఫెడరేషన్ల మద్దతుతో "సహకార్ సే సమృద్ధి 24" ప్యానల్ నుంచి ఏడుగురు అభ్యర్థులు పోటీ చేశారు. వారిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి చలసాని రాఘవేంద్రరావు అత్యధికంగా 211 ఓట్లతో గెలుపొందారు. చలసానితోపాటు ఇదే ప్యానల్ నుంచి పోటీ చేసిన కర్నాటక రాష్ట్ర మాజీ మంత్రి, అజాద్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్, ఎ.ఎం. హిందాస్ గిరి, ది కాస్మోస్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్, సి.ఎ. మిలింద్ కాలే (మహారాష్ట్ర), బార్డోలీ నాగ్రిక్ సహకారి బ్యాంక్ ఛైర్మన్ గౌతమ్ బాయ్ వ్యాస్ (గుజరాత్), అకోల జనతా కమర్షియల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ జియాన్ చంద్ గార్గ్ (మహారాష్ట్ర), ప్రస్తుత నాఫ్కాబ్ డైరెక్టర్ కె. కాలప్ప (కర్నాటక), వర్ఛ కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ కంజీభాయ్ బలాలా (గుజరాత్)లు నూతన డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన పోలింగ్ లో గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ, హర్యానా, ఢిల్లీ తదితర రాష్ట్రాల నుంచి 230 ఓట్లు పోలవ్వగా, 8 ఓట్లు చెల్లలేదు. గెలుపొందిన ఏడుగురు డైరెక్టర్లలో అకోల జనతా కమర్షియల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ జియాన్ చంద్ గార్గ్ 212 సాధించి మొదటి స్థానంలో నిలవగా, రాఘవేంద్రరావు 211 ఓట్లతో ద్వితీయ స్థానంలో నిలిచారు. దేశంలోని సుమారు 1500కు పైగా అర్బన్ సహకార బ్యాంకుల్లో వివిధ విభాగాల్లో మొదటి 20 స్థానాల్లో నిలిచిన విశాఖపట్నం కో ఆ-ఆపరేటివ్ బ్యాంక్ ప్రతినిధికి డైరెక్టర్ స్థానం ఇవ్వాలన్న నాఫ్కాబ్ పెద్దల సమష్టి ఆలోచనలతో చలసాని ఎన్నికయ్యారు. ఈ పదవిలో ఆయన 5 సంవత్సరాలపాటు కొనసాగనున్నారు. కృష్ణాజిల్లా నూజివీడు మండలం వెంకటాద్రి పురం గ్రామానికి చెందిన చలసాని రాఘవేంద్రరావు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్స్ టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులుగా, ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్స్ అండ్ క్రెడిట్ సొసైటీ ఫెడరేషన్ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. మాజీ శాసన సభ్యులు, ప్రముఖ కమ్యూనిస్టు నేత శ్రీ మానం ఆంజనేయులు 1983లో ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి బ్యాంకు పురోభివృద్ధికి చలసాని కృషి చేస్తున్నారు. 1993లో తొలిసారి బ్యాంకు డైరెక్టర్‌గా ఎన్నికైన ఆయన 2006 నుంచి 2013 వరకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్గానూ సేవలందించారు. మానం ఆంజనేయులు 2013లో ఛైర్మన్ బాధ్యతల నుంచి స్వచ్ఛందంగా వైదొలగడంతో 20 ఏళ్లపాటు బ్యాంకు డైరెక్టర్ గా కొనసాగుతున్న చలసాని రాఘవేంద్రరావు ఛైర్మన్ బాధ్యతలు చేపట్టారు. 30 ఏళ్ళపాటు ఛైర్మన్ గా కొనసాగిన మానం ఆంజనేయులు సారథ్యంలో బ్యాంకు ఆర్థిక లావాదేవీలు కోటి రూపాయల నుంచి రూ.3,169 కోట్లకు చేరగా, ప్రస్తుత బ్యాంకు ఛైర్మన్ చలసాని రాఘవేంద్రరావు హయాంలో రూ. 7,263.66 కోట్ల ఆర్థిక కార్యకలాపాలతో దక్షిణ భారతదేశంలో అతిపెద్ద సహకార అర్బన్ బ్యాంక్గా అవిర్భవించింది. సహకార స్ఫూర్తితో బ్యాంకును పురోభివృద్ధి దిశలో నడిపిస్తున్న చలసాని 20 ఏళ్ళుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సహకార అర్బన్ బ్యాంకులు, క్రెడిట్ సొసైటీల బలోపేతానికి కృషి చేస్తున్నారు. అనేక సందర్భాలలో అర్బన్ బ్యాంకుల సమస్యలను ఆర్బీఐ ఉన్నతాధికారులు, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళిన రాఘవేంద్రరావు నాఫ్కాబ్ డైరెక్టర్ గా ఎన్నికవ్వడం సహకార వ్యవస్థ మరింత బలోపేతానికి ఉపయోగపడుతుంది. ఢిల్లీలో అత్యంత ఉత్కంఠభరితంగా జరిగిన డైరెక్టర్ ఎన్నికల్లో 211 ఓట్లతో గెలుపొందడంతో పాటు అత్యధిక ఓట్లు సాధించిన రాఘవేంద్రరావును తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన సహకార వేత్తలు అభినందనలతో ముంచెత్తారు. చలసాని రాఘవేంద్రరావు తండ్రి జగన్నాథరావు కృష్ణాజిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు. వీరి కుటుంబం జాతీయ ఉద్యమం నుండి కమ్యూనిస్టు పార్టీలోకి వచ్చి నాటి నుండి నేటి వరకు కమ్యూనిస్టు ఆదర్శాలకు అనుగుణంగా పనిచేస్తున్నారు, వీరి సోదరులు చలసాని వెంకట రామారావు కార్మిక రంగంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా దీర్ఘ కాలం నుండి పనిచేస్తున్నారు. రాఘవేంద్రరావు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యునిగా ప్రస్తుతం ఉన్నారు. విశాఖ నగర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా, జిల్లా సహాయ కార్యదర్శి వీరు గతంలో పనిచేశారు. నూజివీడు ఎస్ ఆర్ ఆర్ జిల్లా పరిషత్ హై స్కూల్లో, కంభంపాడు హైస్కూల్లో పదవ తరగతి వరకు చదువుకున్నారు. అనంతరం ఏలూరులో ఐటిఐ కోర్సు పూర్తి చేసి విశాఖపట్నం హిందుస్థాన్ జింక్ పరిశ్రమలో కార్మికునిగా పనిచేశారు ఆ సందర్భంలో జింక్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా కార్మిక రంగంలో విశేషమైన కృషి చేశారు విశాఖపట్నంలో అనేక కార్మిక సంఘాల నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించారు.

# ఆకాష్ విద్యాసంస్థలో వేడుకగా జేఈఈ విజేతల సంబరాలు





**విజయవాడ, మేజర్ న్యూస్ :** అక్కడ సంబరాలు మిన్నంటాయి! ఉత్సాహంగా విద్యార్థుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఎంతోమంది విద్యార్థులకు స్ఫూర్తినిచ్చాయి. ఈ సన్నివేశం ఇంకెక్కడో కాదు మన విజయవాడ బెంజ్ సర్కిల్‌లో గల ఆకాష్ విద్యాసంస్థల ప్రాంగణంలోనే.....


ప్రస్తుతం విడుదలైన జేఈఈ మెయిన్స్ 2024 ఫలితాలలో విజయవాడకు చెందిన ఐదుగురు ఆకాష్ విద్యార్థులు 99 శాతానికి పైగా మార్కులు సాధించిన వారిని స్థానిక అకాడమిక్ విభాగం ఘనంగా సత్కరించింది. మంగళవారం ఉదయం ఆకాష్ బెంజిసర్కిల్ కేంద్రంలో మేళ తాళాలతో అభ్యర్థులను అభినందించారు. తమ సంస్థకు చెందిన రిషిశేఖర్ తెలుగు రాష్ట్రాల నుంచి 300 / 300 మార్కులు సాధించి శత శాతం ఫలితంతో ఉన్నతంగా నిలిచాడని ఆకాష్ విద్యాసంస్థల రీజినల్ హెడ్స్ ప్రకటించారు. విజయవాడ సెంటర్ నుంచి నవీన్ చౌదరి-99.40%, తన్మయి శ్రీ సత్య గణేష్-98.71%, కృష్ణ పూజిత-98.69%, శశాంక్ మణికంఠ-98.24% ఫలితాలు సాధించి విజయవాడకు వన్నె తెచ్చారని వారిని ఘనంగా సత్కరించారు. పూలమాల, దుస్సాలువ, పుష్పగుచ్చాలు ఇచ్చి సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆకాష్ బైజుస్ విజయవాడ హెడ్ జామి నారాయణమూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్ నరేష్, ఏరియా సేల్స్ హెడ్ రవి, ఏరియా ఆపరేషన్స్ హెడ్ అర్జున్, బ్రాంచ్ హెడ్ గోపి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ఫలితాలు సాధించిన అనేకమంది విద్యార్థులను సత్కరించారు.

## ఒక లక్షకు పైగా పశువులకు చికిత్స చేసిన ఎస్ఎంఎఫ్జీ ఇండియా క్రెడిట్



**విజయవాడ, మేజర్ న్యూస్ :** భారతదేశంలోని ప్రముఖ ఎన్బీఎఫ్సీల్లో ఒకటైన ఎస్ఎంఎఫ్జీ ఇండియా క్రెడిట్ కో.లిమిటెడ్, తమ 6వ పశు వికాస్ దేను నిర్వహించింది. దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల్లోని 460 పైగా ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించిన ఈ శిబిరాల్లో, ఒక లక్షకు పైగా పశువులకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించారు. 6వ పశు వికాస్ దినోత్సవాన్ని పాడి పరిశ్రమలో మహిళలు నేపథ్యంతో వేడుక చేసుకున్నారు. ఈ కార్యక్రమం ఈఎస్జీ ఫ్రేమ్‌వర్క్‌లోని సామాజిక కోణాన్ని ప్రతిబింబిస్తూ, లింగ వైవిధ్యం యొక్క ప్రాముఖ్యతను, సామాజిక ఉద్ధరణలో జోడించటాన్ని నొక్కి చెబుతుంది..

## వజ్రాభరణాల వర్ఛ్యూ వాలెంటైన్ కలెక్షన్‌ను విడుదల చేసిన భీమా జ్యువెలర్స్



**విజయవాడ, మేజర్ న్యూస్ :** వాలెంటైన్స్ డే వేడుకలు సమీపిస్తున్న వేళ, భీమా జ్యువెలర్స్ వర్ఛ్యూ వాలెంటైన్ కలెక్షన్‌ను విడుదల చేసింది. ఇది ప్రేమ యొక్క స్ఫూర్తిని వేడుకగా జరుపుకునే అద్భుతమైన 18 కేరట్ బంగారు, వజ్రాల ఆభరణాల శ్రేణి. ఈ కలెక్షన్ లో గొలుసులు, ఉంగరాలు, కంకణాలు, చెవి రింగులు వున్నాయి. హృదయపూర్వక భావోద్వేగాల లోతును ప్రతిబింబించే హస్తకళ, మనోభావాలను ప్రతిబింబించేలా ప్రతి ఆభరణం రూపొందించబడింది. ఖచ్చితత్వం, సూక్ష్మ అంశాల పట్ల శ్రద్ధతో, ప్రతి ఆభరణం పూల యొక్క సున్నితమైన అందాన్ని, హృదయాల యొక్క శాశ్వతమైన ప్రతీకలను కప్పి ఉంచుతుంది. రూ. 13,000-78,000 వరకు శ్రేణిలో లభించే 'వర్ఛ్యూ వాలెంటైన్' కలెక్షన్ ప్రేమ, ప్రశంసల సారాంశాన్ని కలిగి ఉంది.

## ఐసిఐసిఐ ప్రూ గోల్డ్ పెన్షన్ సేవింగ్స్ పథకం ప్రారంభం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఐసిఐసిఐ ప్రూ గోల్డ్ పెన్షన్ సేవింగ్స్‌ను ప్రారంభించింది. ఇది పన్ను ప్రయోజనాలను అందించే పెన్షన్ ఉత్పత్తి. కస్టమర్‌లు క్రమబద్ధమైన రీతిలో పొదుపు చేయటానికి, ఆర్థికంగా స్వతంత్ర రిటైర్డ్ జీవితాన్ని గడపడానికి కావలసిన రిటైర్‌మెంట్ కార్పస్‌ను రూపొందించడానికి ఇది వీలు కల్పిస్తుంది. వినియోగదారులు పెట్టిన పెట్టుబడికి భద్రత అందించటమే కాకుండా కాంప్లిమెంటరీ హెల్త్ చెకప్‌లు, పాక్షిక ఉపసంహరణలను సైతం అందిస్తున్న భారతదేశపు మొట్టమొదటి ప్రొడక్ట్. తమ లిక్విడిటీ అవసరాలకనుగుణంగా మూడు సంవత్సరాల వ్యవధి తర్వాత కస్టమర్‌లు చేసిన పెట్టుబడిలో 25 శాతం వరకు ఉపసంహరించుకోవచ్చు.

## ఇండియన్ ఆయిల్ నయీ దిశ - స్మైల్ ఫర్ జువెనైల్ ప్రారంభం




**విజయవాడ, మేజర్ న్యూస్ :** అగ్రశ్రేణి అంతర్జాతీయ ఇండియన్ ఆయిల్ క్రీడాకారులు, జైలు అధికారుల సమక్షంలో, ఫేజ్ 7 పరివర్తన్- ప్రిజన్ టూ ప్రైడ్, ఫేజ్-4 నయీ దిశ - స్మైల్ ఫర్ జువెనైల్ ను ఇండియన్ ఆయిల్ ఛైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్య ప్రారంభించారు. ఫేజ్ 7 పరివర్తన్, ఫేజ్ 4 నయీ దిశ కార్యక్రమాలను 11 జైళ్లు, 12 జువైనల్ హోమ్‌లకు విస్తరించనున్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని విజయవాడతో సహా, 14 రాష్ట్రాల్లోని 1115 మంది ఇందులో భాగస్వాములు కానున్నారు. నగరంలోని జువెనైల్ వెల్ఫేర్, కరెక్షనల్ సర్వీసెస్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్ వేదికగా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ స్టేట్ హెడ్ బి. అనిల్ కుమార్, డైరెక్టర్ బి.డి.వి ప్రసాద్ మూర్తి, ఏపీ ప్రభుత్వ జెడబ్ల్యూసీఎస్ అండ్ డబ్ల్యూఎస్సీ చీఫ్ ప్రొబేషన్ సూపరింటెండెంట్ టి. మధుసూదన్ రావ్, సూపరింటెండెంట్ రాంమోహన్ రెడ్డి, నయీ దిశ ఫేజ్ 4ని వర్చువల్‌గా శ్రీకాంత్ మాధవ్ వైద్య ప్రారంభించారు.



## ఫలితాలలో అనేక సీట్ గెటింగ్ పర్సంటైల్స్ రికార్డు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మంగళవారం ఎన్‌టిఎ వారు విడుదల చేసిన జాతీయస్థాయి ఐఐటి–జెఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాలలో మచిలీపట్నం స్టార్ కాలేజ్ విద్యార్థినీ విద్యార్థులు 'అనేక సీట్ గెటింగ్ పర్సంటైల్స్' సాధించారు. జెఈఈ బి.టెక్ విభాగంలో స్టార్ కాలేజ్ విద్యార్థి కె.శ్రీకర్ 98.2900943 శాతం రికార్డు సృష్టించాడు. వి.పవన్సాయిశ్రియాన్స్ 97.7325541 శాతం, పి.ఖనిజ 96.2016610, కె. వంశీరఘురామ్ 95.7390000, వంటి అత్యుత్తమ పర్సంటైల్స్ సాధించారు. ఇటువంటి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు వారిని ప్రోత్సహించిన వారి తల్లి దండ్రులకు, అధ్యాపక బృందానికి స్టార్ కాలేజీ ప్రిన్సిపాల్, స్టార్ డైరెక్టర్లు పి.శ్రీరాం, బి.ఎ. స్వామి అభినందనలను తెలియజేశారు.

## మర్యాదపూర్వకంగా కలిసిన గోపి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా అవనిగడ్డ మండలానికి నూతన తహశీల్దార్‌గా ఎం సునీల్ కుమార్ గత వారం బాధ్యతలు చేపట్టారు. మంగళవారం రాష్ట్ర యువజన విభాగ సంయుక్త కార్యదర్శి గాజుల జయగోపాల్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషా లు మర్యాదపూర్వకంగా సునీల్ కుమార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి దుసాలువాతో సత్కరించారు.

## 1వ డివిజన్‌లో నగర మేయర్ పర్యటన



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మంగళవారం నమస్తే డివిజన్ కార్యక్రమంలో భాగంగా 1వ డివిజన్‌లో నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ కోర్పొరేటర్ జోగి చిరంజీవి, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మల్లిఖార్జున, హెల్త్ ఇన్స్పెక్టర్ మహేష్, మునిసిపల్ ఔట్ డోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**కృత్తివెన్ను, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్ :** సమాజంలో మహిళలు విద్యను అభ్యసిస్తే కుటుంబాలలో ఆర్థిక పురోగతి సాధించవచ్చు అనే నినాదంతో ముందుకు వెళ్లిన శ్రీ మూర్తి సరోజిని నాయుడు జయంతి వేడుకలను మండల పరిధిలోని పల్లిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం సీనియర్ ఉపాధ్యాయులు కొప్పినీడి సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో సరోజినీ నాయుడు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు స్వాతంత్ర్య సమర యోధురాలు,నైటింగేల్ ఆఫ్ ఇండియా స్వర్గీయ సరోజినీ నాయుడు స్త్రీల అభ్యున్నతికి చేసిన కృషి కి భారత ప్రభుత్వం ఆమె జన్మదినాన్ని జాతీయ మహిళా దినోత్సవం గా గుర్తించారన్నారు..ఈ కార్యక్రమం లో ప్రధాన ఉపాధ్యాయులు ఏసు పాదం, విజయ్ కుమార్, ఏసు బాబు, మురళీకృష్ణ, మహిళా ఉపాధ్యాయినిలు రాజ్యలక్ష్మి, జీ.రాజ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్తు పదార్ధాల దుర్వినియోగం పై అవగాహన



**గన్నవరం, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్ :** నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో గన్నవరంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మత్తు పదార్థాల దుర్వినియోగంపై అవగాహనా కార్యక్రమాన్ని స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ అవగాహనా కార్యక్రమములో నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ యస్.జాకబ్ రాజు మాట్లాడుతూ మత్తుతో జీవితం శూన్యం అని, మత్తు పదార్థాల జోలికి వెళ్ళద్దు అని తెలిసో తెలియక మాదకద్రవ్యాలకు అలవాటు చేసుకుంటున్నారు అని, మత్తు పధార్ధాలతో బ్రతుకు దుర్భరం చేసుకోవద్దు అని, ఎటువంటి మత్తు పధార్ధాలు తీసుకున్నా అవి ప్రాణాంతకమే అని, స్నేహితులు కానీ మరి ఏ ఇతర వ్యక్తులు కానీ మాదక ద్రవ్యాలపై ప్రలోభపెడితే కచ్చితంగా వద్దు అని చెప్పాలని, విద్యార్థి దశలో విద్యార్థులు ఒక్కసారి ధూమపానం, మద్యం సేవించడం, గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఏకాగ్రతను కోల్పోయి మానసికంగా కృంగిపోవడం జరుగుతుందనిన్నారు. చెడు అలవాట్లు అనేవి ఒకరు నుంచి ఒకరు అలవాటు పడి తీవ్ర ప్రమాదస్థాయికి చేరుకుంటరని క్యేన్సర్, ఇతర ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు.

అనంతరం నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ డి.విజయరాణి మాట్లాడుతూ ఈ మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన బాలలను యువత ను డీ–ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకొనిరావచ్చు అని ఈ చికిత్స అందించేందుకు నవజీవన్ బాల భవన్ సంస్థ వారు నూజివీడు లో బోస్కో డీ–ఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసింది అని ఈ లాంటి సమస్యల తో ఉన్నవిద్యార్థులకు యువతకు నూజివీడు మండలం పొలసనపల్లి లో ఏర్పాటు చేసిన బోస్కో డీ అడిక్షన్ కేంద్రాన్ని ఉచితంగా సంప్రదించవచ్చు అని, సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490492020 అని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.రవీంద్ర భవానీ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడుతుందని, ప్రతి విద్యార్థి మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని అన్నారు ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నవజీవన్ బాల భవన్ వారికీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు పీవీ పద్మావతి, మాణిక్యాలరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న సురక్ష పేదలకు వరం

### సురక్ష ద్వారా రాష్ట్రంలో ఆరు కోట్ల 40 లక్షల టెస్టులు నిర్వహించారు

### సురక్ష క్యాంపును ప్రారంభించిన సామినేని

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్:** చిల్లకల్లు గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఇప్పటివరకు మూడు కోట్ల 80 లక్షల ఇళ్లను సందర్శించారని అలాగే ఆరు కోట్ల 45 లక్షల టెస్టులు నిర్వహించారని ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి పేదవానికి లబ్ధి చేకూరుతుందని ఉదయభాను తెలిపారు. ప్రతి క్యాంపులోనూ 14 రకాల వైద్య పరీక్షలతో పాటు 172 రకాల మందులను అందుబాటులో ఉంచుతున్నారని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైద్యానికి అధిక ప్రాధాన్యమిస్తున్నారని, వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని కార్పొరేట్ హాస్పిటలకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను తీర్చిదిద్దారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## శివాలయం చైర్మన్ గెల్లా పూర్ణ జన్మదిన వేడుకలు



**జగ్గయ్యపేట టౌన్, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీ చంద్రమౌళి దేవస్థాన పాలకమండలి చైర్మన్ గెల్లా పూర్ణచంద్రరావు జన్మదినం సందర్భంగా వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో పూర్ణచంద్రరావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు వ్యాపారవేత్త చౌడవరపు జగదీష్, వాసవి కపుల్స్ క్లబ్ వ్యవస్థాపకులు కాకరపర్తి సోమేశ్వరరావు, క్లబ్ అధ్యక్షురాలు వాసా నాగమణి, కోశాధికారి దారా సూర్య కళ రాజా, మార్కెట్ యార్డ్ చైర్మన్ మానేపల్లి నాగబ్రహ్మం, బియ్యం,కిరాణా వర్తక సంఘం ప్రెసిడెంట్ పేరూరి నరసింహారావు, షరాబు వర్తక సంఘం సభ్యులు చౌడవరపు సాయి కిషన్, జెఆర్సి విద్యాసంస్థలు సభ్యులు ఆప్పన ఉదయభాస్కర్, సీనియర్ లాయర్ రాయపూడి శ్రీనివాసరావు, గెల్లా వైకుంఠేశ్వరరావు, శివాలయం పాలకమండలి సభ్యురాలు గీతా విశాల లక్ష్మి, కర్నాటి శ్రీనివాస రావు, చౌవట రమేష్,నోముల సుదర్శన్, మారం శ్రీనివాసరావు, చిన్ననాటి స్నేహితులు 1978వ సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థిలు, పాల్గొన్నారు.

## వైఎస్సార్ పార్టీ వీడి టీడీపీలో చేరికలు



**నందిగామ, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్ :** పట్టణం లోని మంగళవారం నాడు వైయస్సార్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి ఒకటవ వార్డు దామాల మరియమ్మ, దామాలక్ష్మి, మూడవ వార్డుకు చెందిన షేక్ హుస్సేన్ అహ్మద్, షేక్ ఫైజుల్ల, అదం ఖాన్ లు చేరారు. పట్టణ తెదేపా కౌన్సిలర్లు, తెదేపా నేతలతో కలిసి వారి కార్యాలయంలో పార్టీ వారిని పార్టీలోకి సాదరంగా మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఆహ్వానించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ అన్న వదిలిన బాణం రాష్ట్రవ్యాప్తంగా అన్న దురాగతాలను, అరాచకాలను బయటపెడుతుంటే జగన్ రెడ్డి ఉక్కిరి బిక్కిరి అవుతున్నాడు.ఈ ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్ని సామాజిక వర్గ ప్రజలు మోసపోయారు.జగన్ రెడ్డి ఒక్క ఛాన్స్ మోసాలతో మోసపోయిన ప్రజానీకం మా తప్పు మేము తెలుసుకున్నాము అంటూ చెంపలు వేసుకుంటున్నారు.క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రానికి సమర్ధవంతమైన నాయకుడు అధినాయకత్వం కోసం రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారు. తెలుగుదేశం పార్టీలోకి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో మౌళిక సదుపాయాలు పరిశీలన



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న మౌళిక సదుపాయాలపై బిజెపి నేతలు ఆరా తీసారు. రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి సూచనల మేరకు రాష్ట్ర బిజెపి ఎస్.సి మోర్చ అధ్యక్షులు గుడిసె సేవానంద్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్.సి మోర్చ ప్రధాన కార్యదర్శి చాట్రగడ్డ రాజశేఖర్ ఆద్వర్యంలో నియోజకవర్గంలోని సాంఘీక సంక్షేమ వసతి గృహాలు ఎస్.సి గురుకుల పాఠశాలను సందర్శించి హాస్టల్‌లో మౌళిక వసతులు విద్యా వైద్యం, సిబ్బంది తదితర విషయాలను విద్యార్ధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ వసతి గృహాల్లో మౌళిక సదుపాయాలు అరకొరగా ఉన్నాయని, విద్యార్ధులు దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు దృష్టికి తీసుకువచ్చినట్లు చెప్పారు. ముందుగా ఎస్.సి వసతి గృహంలోని అంబేద్కర్ విగ్రహానికి విద్యార్ధులతో పాటు నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ కో కన్వినర్ తుంగల వెంకట గిరి, బిజెపి సీనియర్ నాయకులు మునగాల బాలకృష్ణారావు, సోబిల ఏడుకొండలు, వార్డెన్ పెదసింగు బాబూరావులతో పాటు పలువురు పాల్గోన్నారు.

# కోల్డ్ స్టోరేజ్ ప్రమాదంలో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేయాలి



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల రైలు పేటలో నీ టర్మరిక్ అసోసియేషన్ హాల్లో మంగళవారం పసుపు రైతుల కమిటీ సంఘం నాయకులు సమావేశం నిర్వహించారు .సమావేశానికి రాష్ట్ర పసుపు రైతులకన్వీ నర్ జొన్న శివశంకర్, కాజా వెంకటేశ్వర్రావు హాజరైనారు. ఈ సమావేశంలో శివశంకర్ మాట్లాడుతూ దుగ్గిరాల రైలు పేటలో జరిగిన కోల్డ్ స్టోరేజ్ ప్రమాదంలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు .ప్రమా దం జరిగి నేటికీ 23 రోజులు గడుస్తున్న విచారణ కమిటీ ఇప్పటివరకు నివేదికను బయట పెట్టలేదన్నారు .కోల్డ్ స్టోరేజ్లో 90 వేల క్వింటాలకు 45 వేల కోట్లు భీమా ఉందని ప్రస్తుతం ఉన్న ధరల ప్రకారం రైతులకు భీమా కల్పించాలన్నారు. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకృతి విపత్తుల సహాయ నిధి నుంచి రైతులను ఆదుకోవాలని అన్నారు .ప్రభుత్వం నష్టపోయిన రైతులను గుర్తించి భీమాను వర్తింపచేసి నేరుగా వారు ఖాతాలో నగదున జమ చేయాలని అధికారులను కోరారు .ఈ సమావేశంలో రైతు నాయకులు వేములపల్లి వెంకటరామయ్య ,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు.ము లక సాంబిరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ జెట్టి బాలరాజు కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు మన్నవ నాగమల్లేశ్వరరావు, యోగేశ్వరరావు, యార్లగడ్డ బ్రహ్మేశ్వర రావు భీమవరపు అమ్మిరెడ్డి పోతురాజు కే రామస్వామి గోవిందరెడ్డి రమేష్ బాబు వెంకటప్పా.రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు కనీసం త్రాగునీరు కూడా ఇవ్వలేని దుస్థితిలో వైసీపీ ప్రభుత్వం - కోవెలమూడి రవీంద్ర

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ లో చెత్త మీద పన్నులు వేసే వైసీపీ ప్రభుత్వం, నేడు ప్రజలకు కనీసం స్వచ్ఛమైన త్రాగునీరు కూడా ఇవ్వలేని దుస్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందని గుంటూరు పశ్చిమ నియోజ కవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నాని) ఆగ్రహం వ్యక్తం చేసారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ... గుంటూరు నగరంలో మంచినీరు కలుషితమై అధికారికంగా ఇద్దరు చనిపోయారు.అనధికారికంగా 10మంది చనిపోయారు. ఈ యొక్క దద్దమ్మ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ముఖ్యమంత్రి గాని ఇతర మంత్రులు గాని ఈ చనిపోయిన వారి పట్ల ఏ విధమైన కనీస బాధ్యత లేకుండా "హెల్త్ ఎమర్జెన్సీ వస్తే స్పందిస్తాను" అని ఆరోగ్యా శాఖ మంత్రి విడదల



రజనీ చెప్పటం దుర్మార్గాం.అప్పటి వరకు ప్రజ లను ఏమి చేయదలచినారు. కనీసము ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు కూడా అందించలేని నిస్స హాయత స్థితిలో ఉంది ఈ ప్రభుత్వం.ఈ గుం టూరు నగరంతో పాటు రాష్ట్రంలో అతిసార వ్యాధి ప్రబలింది.దీనిని ప్రభుత్వం దాచిపెడుతుంది. మరో 2నెలల్లో ఎన్నికల కోసం ప్రజల్లోకి వెళ్లబోతున్నారు. వారికి ఈ వైసీపీ నేతలు ఏమి సమాధానం చెబుతారు. విడుదల రజని వైద్య ఆరోగ్య శాఖ మీద దృష్టి సారించి, ఇటువంటి సంఘటనలు జరగకుండా సమీక్షలు చేయాలి. గాని అంతా అయిపోయిన తరువాత నటిస్తే ప్రజల ఆగ్రహానికి గురికాకతప్పదు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి నెలకి ఒక సారి శుభ్రపరిచేవారు. మురుగునీటిలో మంచి నీళ్ల పైప్ లైన్లు ఉన్నాయి. కాబట్టి అధికారులు వెంటనే నీరు ఎక్కడ కలుషితమవుతున్నదో గమనించుకోని,నీరు కలుష తం అవ్వకుండా శ్రద్ద వహించాలి.అలాగే ప్రజాప్ర తినిధులు కూడా మీకు మిగిలి ఉన్నది కేవలం 60రోజులే కాబట్టీ చేసిన నిర్లక్ష్యంకు బాధ్యత వహిస్తూ వెంటనే చనిపోయిన కుటుంబాలకు 50లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాము.

# న్యాయవాదులకు మద్దతు తెలిపిన నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్ : ప్రజా వ్యతిరేక భూమి హక్కు చట్టం (ల్యాండ్ టైటిల్ యాక్ట్ 27/1023) ను తక్షణమే రద్దు చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేస్తున్నారు. అందులో భాగంగా గుం టూరు న్యాయస్థానం ఎదుట 44వ రోజు రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. గుంటూరు తూర్పు టిడిపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో దీక్ష నిర్వహించారు. ఈ దీక్షకి మంగళవారం గుంటూరు తూర్పు నియో జకవర్గ ఇంచార్జి మహమ్మద్ నసీర్ మద్దతు తెలిపారు. నసీర్ గారు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక భూమి హక్కు చట్టం రద్దు చేసే దాకా తన వంతు సహాయ సహకారాలు తెలుగుదేశం పార్టీ తరపున కూడా ఉంటాయని హామీ ఇచ్చారు, అసమర్ధ ప్రభుత్వం చేయకపోయినా ఖచ్చితంగా తెలుగు దేశం పార్టీ అధికారం లోకి రాగానే ఇటువంటి చీకటి జీవోలను రద్దు చేస్తామని తెలియచేసారు ఈ దీక్షకి సంఘీభావం తెలిపిన గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కెవికె సురేష్ గారు,ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ,ట్రెజరర్ విజయ రాజు,సీనియర్ న్యాయవాదులు కొల్లి శంకర్రావు గారు,బ్రహ్మానంద రెడ్డి గారు,లావు అంకమ్మ చౌదరి ,,చిగురుపాటి రవీంద్ర బాబు ,గుంటుపల్లి సాయి వరప్ర సాద్, సిద్ద సత్యనారాయణ తదితరులు దీక్షకి సంఘీభావం తెలిపారు. ఈ దీక్షలో గుంటూరు తూర్పు లీగల్ సెల్ అధ్యక్షుడు కాలె దేవదాసు,గుడిపల్లి నవీన్ కృష్ణ,పసుపులేటి సాంబశివరావు,వడితే శ్రీను నాయక్,లుక్కా వెంక టేశ్వర్లు,షేక్ అమర్,బొప్పు శ్రీనివాసరావు,నన్నపనేని లక్ష్మీ,మైల విజయ భారతి పాల్గొన్నారు.

# ఐఐటీ జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో విజ్ఞాన్ విద్యార్థుల ప్రభంజనం

చేబ్రోలు, మేజర్ న్యూస్ : 2024 జనవరి నెలలో జరిగిన జాతీయ స్థాయి ఐఐటీ జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబ రిచారని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త జి.శ్రీకూర్మనాథ్ తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని ఇంటర్ కళాశాలలో మంగళవారం చేబ్రోలు, గుంటూరులోని విజ్ఞాన్ మహిళా జూనియర్ కళాశాలల విద్యార్థులతో ఆయన అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజ్ఞాన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జె.మోహనరావు, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ వై.వెంకటేశ్వరరావులు మాట్లా డుతూ 2024 జనవరిఐఐటీ జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన ఐ. హనీత్ (99.67), ఎం.స్నేహ (99.46), రోహన్ (98.48), కే.లీలావతి (98.30), బీ. యోగ



విజయ్ కుమార్ (98.07), ఎస్.వెంకట గాయత్రి (96.32), ఏ.దీపిక (95.78), టీ.సంజయ్ తేజ (94.71), పీ.గౌతమ్ (94.61), ఎం.నాగసాయి ప్రకాష్ (93.66), వీ.అభిరామ్ (93.57),నాగ మానస (93.56), ఏ.చంద్రిక (93.07), ఏ.థా ఫిల్ (93.50), జీ.వైశాలి (92.76), సీ.రేవంత్ (92.11), జీ.పుల్లారెడ్డి (92.05), వీ.నందిని (91.60), వై.నాగకార్తికేయ (90.96) పర్సంటై ల్తో ప్రభంజనం సృష్టించారని పేర్కొన్నారు. ఐఐటీ జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తమ కళాశాలకు చెందిన 25 శాతం మంది విద్యార్థులు 90 శాతంకు పైగా పర్సంటైల్ సాధించారని వెల్లడిం చారు. సాధారణ విద్యార్థులతో తాము ఈ అసాధా రణ ఫలితాలు సాధించామని తెలిపారు. పోటీ పరీక్షల కోసం తాము ఇస్తున్న ప్రత్యేక శిక్షణల ఫలి తంగానే తమ విద్యార్థులు జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటగలుగుతున్నారని పేర్కొన్నారు. ఐఐటీ జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో సత్తాచాటేందుకు వీలుగా కాలేజీలో విద్యార్థులకు 30కి పైగా మాక్ టెస్టులు నిర్వహించామని పేర్కొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణ దేవరాయలు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వం ఒప్పందాన్ని అమలు చేయాలి : సీఐటీయూ



పొన్నూరు మేజర్ న్యూస్ : అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో 42 రోజులు సమ్మెలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సిఐటియు నాయకులతో చేసుకున్న ఒప్పందం ప్రకారం సమ్మె కాలంలో వేతనాలు, జీవో విడుదల తదితర ఒప్పందాలను ప్రభుత్వ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు పొన్నూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ వెంకటర మణకు మంగళవారం సిఐటియు నాయకులతోకలిసి అంగన్వాడి నాయకులు వినతిపత్రం అందించారు. ఒప్పందం ప్రకారం సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ రక్షణ కు ఎఫ్ ఆర్టీఐ కృషి



తుళ్ళూరు,మేజర్ న్యూస్ : సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) చట్టం రక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ కోరారు.మంగళవారం మండల కేంద్రమైన తుళ్ళూరు మండల పరిషత్ కార్యాలయం లో ఎండీఓ శివన్నరాయన ను కలిసి చట్టాలతో రూపొందించ బడిన నూతన సంవత్సర కేలండర్ నీ చం ద్రమోహన్ అందజేశారు. అదేవిధంగా ఏఆర్ఓ సుదీర్ కు, ఎపిఒ చిన వీరయ్య కు కేలండర్ అందజేశారు.ఈ సందర్బంగా చంద్రమోహన్ మాట్లాడుతూ నీతి నిజాయితీ గా ఆర్టీఐ లు పెట్టే పక్కదారులు పట్టకుండా సమాచారం కోసమే యాక్టివిస్టులు కృషి చేసి చట్టాన్ని పటిష్ట స్థితిలో ఉంచేలా చూడాలని, మేధావులు,ఉద్యోగులు సహకరించాలని కోరారు. పేద ప్రజలకు ఆర్టీఐ సమస్యల పరిష్కారానికి దోహదకారిగా పనిచేస్తుందని వివరించారు. ఈకార్యక్రమంలో ఎఫ్ ఆర్టీఐ మండల అధ్యక్షులు నల్లగొండ రాము పాల్గొన్నారు.

# నారా లోకేష్ సహకారం తో టిఫిన్ బండ్లు అందజేత



మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి మండలం యర్రబాలెం గ్రామంలో అద్దె బళ్ళ లపై వ్యాపారం చేసుకుంటూ అద్దె భారం తో ఇబ్బందులు పడుతున్న యర్రబాలెం గ్రామ చిరు వ్యాపారులు మండిపూడి పరిశుద్ధ, తోకల రాయప్ప, షేక్ షహనాజ్, భీమవరపు శివయ్య,లు నారా లోకేష్ కి అర్జీ రూపంలో విన్నవించుకోవడం జరిగినది. మంగళవారం జీవనోపాధి నిమిత్తం వీరికి టిఫిన్ బండి తోపుడు బండ్లను టీడీపీ నాయకులచే అందజేయించిన నారా లోకేష్. టిఫిన్ బండి, తోపుడు బండ్లు అందజేసిన వారిలో టీడీపీ నాయకులు రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, దానబోయిన రామారావు, సుబ్బారావు, పానయ్య, యలమంచిలి పద్మజా, శాంతి,ఫిరోజ్ ఖాన్, జనసేన నాయకులు కాపురౌత్ సుందరయ్య, బత్తినేని అంజయ్య, దుళ్ళపూడి పావని , భాగ్యారావు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ స్ఫూర్తితో



మంగళగిరి మేజర్ న్యూస్ : రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్ చంద్ ఆర్థిక సహాకారం తో పెదవడ్లపూడి గ్రామంలో చిరు వ్యాపారి షేక్ మస్తాన్ వలీ అనే వ్యక్తి కి బడ్డీ కొట్టును మంగళవారం అందచేశారు. తమ జీవనోపాదికి తోడ్పాటు నందించిన నారా లోకేష్ జవ్వాది కిరణ్ చంద్ కు తెలుగుదేశం పార్టీ నాయకులకు మస్తాన్ వలీ కుటుంబం ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, సీనియర్ నాయకులు మాదల రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు రూ.25 వేలు ఆర్థికసాయం



తెనాలిరూరల్,మేజర్ న్యూస్: రూరల్ మండలం కొలకలూరు ముస్లిం కాలనీలో షాట్ సర్క్యూట్ వలన అగ్నిప్రమాదం సంభవించి పూరిల్లు దగ్ధమైన బాధితులు షేక్ మబ్బుల్, షేక్ ఇబ్రహీంల కుటుంబాలను ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆదేశాల మేరకు పార్టీ నాయకులు దుబాయ్ బాబు, అక్కిదాసు కిరణ్ పరామర్శించి రూ.25 వేలు,నిత్యావసరాలు అందజేశారు. ప్రమాద విషయాలను అడిగితెలుసుకున్నారు.బాధితులకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెచ్చింగ్ శ్రీను,ఎంపీటీసీ సభ్యులు కాలిశెట్టి ఫణికుమార్,దోసపాటి నాగదేవిక,ప్రసాదం సురేష్,వీరమల్లు కార్తికేయ,ఉన్నం రాజేంద్ర,షేక్ ఖాజావలి,అమీర్ బాషా,యార్డ్ డైరెక్టర్ లక్ష్మీ కోటేశ్వరరావు,మల్లవరపు భరత్, అజ్గర్ అలీ,ముస్లిం మత పెద్దలు షేక్ మహ్మద్ అనీఫ్,షేక్ జానీ,సుభాని పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే సుబ్బారెడ్డి పిచ్చి ప్రేలాపనలు

### అమరావతి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మినేని



తుళ్లూరు మేజర్ న్యూస్ : రాజధాని అమరావతి విషయంలో వైసీపీ నేత సుబ్బారెడ్డి పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని రాజధాని అమరావతి కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కొమ్మినేని సురేష్ బాబు అన్నారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పిచ్చి తలకెక్కిందని రోకలి కట్టమన్నారంట తలకి, ఆలా ఉంది వై వి సుబ్బారెడ్డి మాట్లాడే మాటలు అలాగా ఉన్నాయని అన్నారు వైసిపి నాయకులకి వై వి సుబ్బారెడ్డి రాబోయే ఎన్నికలలో మిమ్మల్ని ఓడించటానికి ప్రజలు సిద్ధం గా ఉన్నారని తెలిసి ఓటమి భయం తో పిచ్చిగా ప్రెస్ ముందు ఏదేదో మాట్లాడేస్తూ ఉన్నారన్నారు హైదరాబాద్ ని తిరిగి ఉమ్మడి రాజధానిగా ఉండాలని చెప్పటం సిగ్గుచేటు అన్నారు, వినేవాడుంటే రేపు ఢిల్లీ ని ఆంధ్రాకి ఉమ్మడి రాజధానిచేయమంటారుఅని,ఉన్న రాజధాని అమరావతిని అభివృద్ధి చేయటానికి చేత రాక 3 రాజధానుల వంకతో 5 సంవత్సరాలు అదిగో పులి అనే సామెతలాగా పారిపోయి ఇప్పుడు మళ్లి కొత్త డ్రామాకు తెరతీస్తున్నారు., మీరు ఎన్ని పిచ్చి మాటలు చెప్పిన రాష్ట్ర రాజధాని అమరావతి ఒక్కటే,అని షర్మిలమ్మ నాయకత్వంలో అమరావతి కోసం జరిగే ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో ముందు ఉంటుందని అన్నారు

## కొండంత అండగా నిలిచిన జంపాల సుబ్బారావు అభివృద్ధి కార్యక్రమాల్లో ముందున్న దోస్త్



అభివృద్ధి చేసిన శ్మశానవాటిక

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండల కేంద్రమైన దుగ్గిరాల గ్రామంలో ఓ సామాన్య కుటుంబంలో జన్మించిన జంపాల సుబ్బారావు పలు సామాజిక కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలకు కొండంత అండగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో యువతకు ఆదర్శంగా నిలిచారు. దుగ్గిరాల వన్ సే వా ట్రస్ట్ ఏర్పాటు చేసి దశాబ్దం పాటుగా గ్రామంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ పలు కార్యక్రమాలకు విరాళాలు అందిస్తూ గ్రామ ప్రజలకు చిరపరిచితుడై.నాడు. గ్రామాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతుల నుమెరుగుపరిచి గ్రామంలోని నిరాశ్రయులకు గూడు కల్పిం చేందుకు ఏర్పాట్లను ప్రారంభిస్తున్నారు. ప్రతి. ఏడాది దోస్త్ ద్వారా యువతకు సాఫ్ట్ స్కిల్స్ స్పోకెన్ ఇంగ్లీష్ లాంటి వాటిపై శిక్షణ ఇప్పించడం తోపాటు విద్యార్థులకు పలు రకాలుగా చేయూతనందిస్తున్నాడు. పేద విద్యార్థులకు పేద ప్రజల అభివృద్ధికి గ్రామాభివృద్ధికి దోస్త్ ద్వారా మెగా మెడికల్ క్యాంపు.లను ఏర్పాటు చేసి వైద్య శిబిరా ల్లో ఉచిత మందులను పంపిణీ చేస్తూ సేహభాష్ ప్రవాస భారతీయుడు జంపాల సుబ్బారావు అనిపించుకుంటున్నాడు .గ్రామాభివృద్ధే ధ్యేయంగా జంపాల సుబ్బారావుతో పాటుగా మరెందరికో మదిలో తట్టిన ఆలోచన నేపథ్యంలో వెల సిన దోస్త్ క్రమంగా దశాబ్దం పైబడి గ్రామానికి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం విశేషం .ఆనాటి నుండి ఈనాటి వరకు సేవా కార్యక్రమాల్లో దోస్త్ సేవలందించడమే గాక ప్రతి ఏడాది సంక్రాంతి సంబరాలను. అంబరాలు తాకే విధంగా నిర్వహిస్తూ దేశ విదేశాల నుండి తరలి వచ్చి దోస్త్ సేవలోలీనమవుతున్నారు. సంక్రాంతి సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ముగ్గుల పోటీలు ఆటలు పోటీలు వ్యక్తిత్వ 0 లాంటి పోటీలను. ఏర్పాటు చేసి గెలుపొందిన విజేతలకు పారితోషకాలను మెమొంటోలను కూడా అందచేయడం విశేషం. గ్రామంలోని పేద విద్యార్థులకు ఉపకార. వేతనాలు, యువతకు ఉపాధి నైపుణ్యత అందిస్తూ పాఠశాలలలో మెరు గైన వసతులు కల్పించేందుకు విరాళాలు అంద జేశారు. గ్రామంలోని స్మశాన వాటికను అభివృద్ధి చేయడంతో పాటు, శాఖ గ్రంథాలయ భవనానికి సహాయాన్ని అందజేశారు .గ్రామంలోని ప్రధాన రహదారి చిన్న భిన్నమై పాదాచారుల సైతం నడిచేందుకు పలు ఇక్కట్లుకు గురవుతున్న తరుణంలో రోడ్లపై ఏర్పడిన గుంటలను. పూడ్చడమే కాకుండా రోడ్ల వెంబడి గ్రీనరీని పెంచే విధంగా మొక్కలు నాటి ప్రజలకు ఆక్సిజన్ ను అందజేస్తున్నారు. బంగ్లా వద్ద కళాశాల ప్రాంగణంలో ఉన్న గ్రౌండ్ను ముస్తాబు చేసి గ్రామ ప్రజలకు దోస్త్ ఎంతో సహాయ.పడ్డది .గ్రామంలో 2012లో వెలసిన దోస్త్ ఆధ్వర్యంలో పలు ఆర్థిక అభివృద్ధిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న దోస్త్ సంస్థతోపాటు దోస్త్ ఏర్పాట్లు లో కొండంత అండగా నిలిచిన ప్రవాస భారతీయుడు జంపాల సుబ్బారావును గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు మరెన్నో సేవా కార్యక్రమాలు అందజేయాల. నేఆశయంతో గ్రామ ప్రజలు పదేపదే కోరుకోవడంతో పాటు ,గ్రామంలో అభివృద్ధి కి బాటలు వేస్తున్న దోస్త్ ను ఆదర్శంగా తీసుకుని మరింతగా ప్రజలు ఎదగాలని ,తమ గ్రామాల్లోని ప్రజలు మరింతగా అభివృద్ధి చెందాలని కోరుకోవడం ఎంతో అభినందించదగ్గ విషయం..

## నారా లోకేష్ ఆర్థిక సహాకారంతో ఆధునాతన రాట్నాలు పంపిణీ



మంగళగిరి, మేజర్ న్యూస్: చేనేతకు చేయూత కార్యక్రమంలో భాగంగా 10వ విడతలో మంగళగిరి పట్టణంలోని 8, 19, 21, 22, 26 వార్డులకు చెందిన 50 మంది చేనేత మహిళలకు చేనేత కమిటీ నాయకులు రాట్నాలు అందజేశారు. మంగళవారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో చేనేత కమిటీ నాయకులైన రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయ రావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు ఆధ్వర్యంలో రాట్నాలు పంపిణీ చేశారు. తమకు రాట్నాలు అందించాలని చేనేత మహిళలు నారా లోకేష్‌కు ఆర్జీ రూపంలో కోరగా వెంటనే స్పందించిన నారా లోకేష్ స్థానిక నాయకుల ద్వారా రాట్నాలు పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా రాట్నాలు అందుకున్న మహిళలు నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుత్తికొండ ధనుంజయరావు మాటాడుతూ ఎక్కడ లేని విధంగా నారా లోకేష్ చేనేతకు చేయూత అనే కార్యక్రమాన్ని ప్రారంభించి నియోజకవర్గంలో చేనేతల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. చేనేతలను జగన్‌మోహన్ రెడ్డి మోసం చేస్తున్నాడని ఆరోపించారు. చేనేత ముడి సరుకులు విపరీతంగా పెరిగిపోవడం వల్ల పనులు లేక చేనేత కార్మికులు జీవనోపాధికి దూరమయ్యారన్నారు. జగన్ అసమర్థత వల్ల 60 మంది చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. టీడీపీ పాలనలో అమలు చేసిన చేనేత పథకాలను సీఎం జగన్ నిలిపి వేశారన్నారు. టీడీపీ హయాంలో నేతన్నల సంక్షేమం కోసం నూలు, రంగులపై సబ్సిడీ, చేనేత సహాయ నిధి, చేనేత పొదుపు నిధి, రంగులు, మరమగ్గాలకు భారీగా సాయం అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, రాష్ట్ర పద్మశాలి సాధికార సమితి మీడియా కోఆర్డినేటర్ తిరువీధులు బాపనయ్య, కాశిన కొండలరావు, బలభద్ర రమేష్, వడిశా నరేష్, బూదాటి శ్రీనివాసరావు, పట్టణ తెలుగు యువత ఉపాధ్యక్షులు మహమ్మద్ ఆరిఫ్, కాట్రు రవికుమార్, పేరం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జనరిక్ మెడికల్ షాపు ను ప్రారంభించిన మాజీ హెూం మంత్రి సుచరిత



తాడికొండ, మేజర్ న్యూస్ : తాడికొండ గ్రామం ప్రైమరీ అగ్రికల్చరల్ క్రెడిట్ సొసైటీ ప్రాంగణంలో జనరిక్ మెడికల్ షాప్ ను తాడికొండ మండలం వై.యస్.ఆర్ .కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి ప్రారంభోత్సవం చేసిన తాడికొండ నియోజకవర్గం సమన్వయకర్త, ప్రత్తిపాడు శాసనసభ్యులు, మాజీ హెూం మంత్రి మేకతోటి సుచరిత. ఈ కార్యక్రమంలో తాడికొండ నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి, తాడికొండ మండల ముఖ్యనాయకులు, మండల కన్వీనర్, ఎం.పి.పి.సభ్యులు, జడ్.పి.టి.సి.సభ్యులు, సర్పంచులు, ఎం.పి.టి.సి.లు, వార్డ్ సభ్యులు, వివిధ అనుబంద విభాగాల నాయకులు, జె.సి.యస్.కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గ్రామ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ అధికారిని కలిసిన ఉపాధ్యాయులు



పొన్నూరు మేజర్ న్యూస్ : నూతనంగా బాధ్యతలు చేపట్టిన బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి కే నారాయణ రావు మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రధాన కార్యదర్శి షేక్ కరిముల్లా బాపట్ల జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు ప్రధాన కార్యదర్శి కత్తి శ్రీనివాసరావు ఉపాధ్యక్షుడు వెంకట్రావు సుబ్బారెడ్డి తదితరులు జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు జయక ుమార్ భూపతి రావు వేణుమాధవ్ వేంకటేశ్వర్లు నిరక్షణ్ రావు రమేష్ కలిసి అభినందనలు తెలియజేశారు .

# ఉత్తమ పార్లమెంటేరియన్ గా చెరగని ముద్ర వేసిన గల్లా జయదేవ్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : 17వ లోక్ సభ పార్లమెంట్ సమావేశాల ముగింపు సందర్భంగా గుంటూరు పార్లమెంట్ సభ్యులు జయదేవ్ గల్లా గారిని దేశ రాజధాని ఢిల్లీలోని అశోకా రోడ్డు (50) లోగల జయదేవ్ గల్లా అధికారిక నివాసంలో గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు రావిపాటి సాయి కృష్ణ బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల తరుపున జ్ఞాపిక ను అందజేసి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భం రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూబి 2014-2024 వరకు పదేళ్ల పాటు ఎపి ప్రజా గళాన్ని తన తనగళంగా దేశ రాజధానిలో పార్లమె ంట్ సాక్షిగా ప్రత్యేక హోదా విభజన హామీలు ఎపి హక్కుల సాధనకై వీరోచిత పోరాటం చేసారు. వైకాపా ప్రభుత్వం ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ తెచ్చిన మూడు రాజధానుల బిల్లుకు వ్యతిరేఖంగా రాష్ట్రానికి అమరావతి మాత్రమే ఏకైక రాజధానిగా కేంద్రం గుర్తించే విదంగా భారత దేశ చిత్రపటంలో ఎపి రాజధాని గురించి ప్రశ్నిస్తూ ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వం ద్వారా అమరావతి ఒక్కటే అని చిత్రపటంలో పెట్టించిన ఘనత జయదేవ్ గల్లా కె దక్కుతుంది. స్వతంత్ర సమర వీరుల కుటంబం నుంచి వచ్చిన జయదేవ్ అమరావతి రాజధాని పరిరక్షణ మహోద్యమంలో రైతుల పక్షాన రాజధాని కోసం విరోచిత పోరాటం లో పోలీసుల లాఠీలను సైతం లెక్కచేయకుండా అసెంబ్లీ ముట్టడిని వ్యూహాత్మకంగా జయప్రదం చేసి ముందుకు కదిలిన తీరు యువతకు స్ఫూర్తి దాయకం. రాజధాని అమరావతిలో గజం భూమి లేకపోయినప్పటికీ తన అమ్మమ్మ పేరు అయిన అమరావతికి రాజధాని రైతుల ఉద్యమానికి పలు దఫాలుగా వివిధ రూపాల్లో సుమారు 40 లక్షల ఆర్థిక సాయాన్ని అందించటమే గాక అమరావతి పైన తన మమకారాన్ని చాటుకున్నారు. గడచిన పది సంవత్సరాలలో ఎంపి నిధుల ద్వారా పార్లమెంట్ పరిధిలో ఎన్నో సిమెంట్ రోడ్లు డ్రైన్లు మరియు పల్లెల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలతో గుంటూరు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములయ్యా రు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్స్ వెయిటింగ్ హాల్ కొరకు సొంత నిధులు కోటి రూపాయలు ఎంపి నిధుల నుండి కోటి రూపా యలు క్యాన్సర్ హాస్పిటల్ కు 25 లక్షలు ఇచ్చి దాత్రుత్వాన్ని చాటుకున్నారు. కోవిడ్ -19 సమయంలో రాజన్న ట్రస్ట్ ద్వారా సొంత నిధులు 5 కోట్లు రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి ఎంపి నిధుల నుండి ఒక కోటి రూపాయలు నగదుతో పాటు భారీగా %టీ%-95 మాస్కులు ,శానిటైజర్లు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి అందజేసి సామాజిక బాధ్యతను చాటుకున్నారు. గుంటూరు జిల్లా ప్రజలకు నగరంలోనే పాస్ పోర్టు కార్యాల యాన్ని ఏర్పాటు చేసేవిధంగా తోడ్పడటమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో తెలుగు ప్రజలు విద్యార్థులు ఎటువంటి ఆపదలో చిక్కుకున్న ఎక్స్టర్నల్ అఫిసర్స్ మంత్రిత్వ శాఖ ద్వారా వెనువెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి తోడ్పడ్డారు. రాజకీయ వేధింపులతో వ్యాపారాలను దెబ్బతీసే విధంగా బెదిరింపు రాజకీయాలతో అధికార పక్షము ఇబ్బందులకు గురిచేసినప్పటికీ పార్టీ మారాలని వదిలేస్తామని రాయబారాలు పంపి నప్పటికీ తలవంచకుండా రాజకీయ నిష్క్రమణ నిర్ణయాన్ని తీసుకున్నారే తప్ప నమ్మిన నాయకుడిని మోసం చేయకుండా ముందవసారి గెలిచే ఆకాశం ఉన్నప్పటికి హుందాగా తప్పుకొని గుంటూరు జిల్లా ప్రజానీకం మరియు రాష్ట్ర ప్రజల గుండెల్లో జయ దేవ గల్లా చిరస్థాయిగా చెరగని ముద్రవేశారన్నారు.

# క్లోరినేషన్ శాంపిల్స్ సేకరించండి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : శారదా కాలనిలోని ప్రతి ఇంటిలో త్రాగునీటి సరఫరా జరిగే సమయంలో క్లోరిన్ శ్యాంపిల్స్ సేకరించాలని, ఇళ్లల్లో నిల్వ చేసిన నీటిని కూడా తొలగించేలా ఎమినిటి కార్యదర్శులు, ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కమిషనర్ %డ% డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సిడిఎంఎ) శ్రీకేష్ బి.లత్కర్ తెలిపారు. మంగళవారం నగర కమిషనర్ కీర్తి చేకూరి, స్పెషల్ ఆఫీసర్, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ ఆనందరావు, ఇతర అధికారులతో కలిసి సిడిఎంఎ శారదాకాలని రిజర్వాయర్, పట్టణ ఆరోగ్య కేంద్రం, పలు వీధుల్లోని పైప్ లైన్ కనెక్షన్స్ ని పరిశీలించి, తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సిడిఎంఎ తొలుత శారదా కాలని రిజర్వాయర్ ని పరిశీలించి క్లోరినేషన్ ప్లాంట్ నుండి గత 10రోజులుగా త్రాగునీటిలో కలిపిన క్లోరిన్ వివరాలు నమోదు చేసిన రిజిస్టర్ ని తనిఖీ చేసి ఇంజినీరింగ్ అధికారులను, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజర్వాయర్లలో జరుగుతున్న క్లోరినేషన్ ని పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఈ.ఎన్.సి.ని ఆదేశించారు. లైన్ల వారిగా విధులు కేటాయించబడ్డ ఇంజినీరింగ్ అధికారులు తప్పనిసరిగా ప్రతి ఇంటి నుండి త్రాగునీటి సరఫరా సమయంలో క్లోరిన్ శ్యాంపిల్స్ సేకరించాలని, అలాగే ఇళ్ళల్లో నీటిని నిల్వ చేసుకుంటే వాటిని పరిశీలించి, ఎక్కువ కాలం నిల్వ ఉన్న నీటిని తొలిగించాలని ఆదేశించారు. శారదా కాలనిలోని ప్రతి వీధిలోని పైప్ లైన్లను పూర్తి స్థాయిలో తనిఖీ నిర్వహించి, పైప్ లైన్ లీకులు, సైడ్ కాల్వల్లో, సమాంతరంగా ఉన్న పైప్ లైన్లను, నీటి కుళాయిలను యుద్ధప్రాతిపదికన షిఫ్ట్ చేయడానికి అవసరమైన సిబ్బంది, సామగ్రిని అందుబాటులో ఉంచుకోవాలని ఎస్.ఈ.ని ఆదేశించారు. అనంతరం పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి, చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు. కేంద్రంలో అదనపు వైద్యులు, వైద్య సిబ్బంది, తగిన మెడిసిన్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు. కమిషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ శారద కాలని రిజర్వాయర్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, లైన్ల వారిగా సీనియర్ ఇంజినీరింగ్ అధికారులతో ప్రత్యేక సిబ్బందిని కేటాయించామని తెలిపారు. రిజర్వాయర్ల వద్ద క్లోరినేషన్ ను డిఈఈలు నేరుగా పరిశీలించి సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే రిజర్వాయర్ల వారిగా త్రాగునీటి సరఫరా, ఆరోగ్య సమస్యలపై ఆటోల ద్వారా మైక్ ప్రచారం చేస్తున్నామని, వాలంటీర్లు, కార్యదర్శుల ద్వారా ఇంటింటికీ కూడా ప్రజలకు అవగాహన కల్గిస్తామని తెలిపారు. పర్యటనలో పబ్లిక్ హెల్త్ ఎస్.ఈ. ఎన్.శ్రీనివాసులు, జిఎంసి ఎస్.ఈ. సుందర్రామిరెడ్డి, సిఎంఓహెచ్ డాక్టర్ ఆషా, ఎంహెచ్ఓ మధుసూదన్, ఈ.ఈ.లు కోటేశ్వరరావు, కొండారెడ్డి, కార్పొరేటర్ డి.వంశీ, డిఈఈలు, ప్రజారోగ్య అధికారులు పాల్గొన్నారు.

# జగన్ పక్షాన ఎన్నికల యుద్ధానికి జనం సిద్ధం - లేళ్ళ అప్పిరెడ్డి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య. బ్యూరో : రానున్న ఎన్నికల కురుక్షేత్రంలో... అభివృద్ధి – సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకు సాగిన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ను అర్జునుడిగా ముందు పెట్టుకున్న సజ్జనులు ఓవైపు, ప్రగతి నిరోధకం – పెత్తందారీ మనస్తత్వం గల అక్రమార్కుడు చంద్ర బాబు నేతృత్వంలోని దుర్జనులు మరోవైపు ఉన్నట్లు ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆ పక్కనుంటారో... ఈ పక్కనుంటా రో... ప్రజలు తేల్చుకోవాల్సిన సమయం ఆసన్న మైందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటికే జగనన్న సిద్ధం సభలకు లక్షలాదిగా హాజరై వాటిని జయప్రదం చేయడం ద్వారా తామంతా జగన్ పక్షానే నిలబడి ఉన్నామన్న వాస్తవాన్ని ప్రజలు తేల్చిచెప్పారని ఆయన స్పష్టం చేశారు. గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన ఉమ్మారెడ్డి వెంకటరమణను కృష్ణనగర్‌లోని ఎమ్మెల్యే కిలారి రోశయ్య ఇంట్లో మంగళవారం లేళ్ళ అప్పిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలియజే శారు. అనంతరం లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, "నాయకుడంటే నిత్యం జనం కోసం ఆలోచించాలి. ప్రజల బాగు కోసం అహర్నిశలు కష్టపడాలి. అలా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం.. అందరి సంక్షేమం కోసం.. కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ నిజంగా అర్జునుడే అని కొనియాడారు. కేవలం తన స్వార్థం కోసం.. తన రాజకీయ భవిష్యత్ కోసం.. తమ పెత్తందార్ల బాగు కోసం.. దోచుకుని దాచుకునే తమ పచ్చ దండు కోసం.. విలువలకు తిలోదకాలు ఇచ్చే చంద్రబాబు అసలుసిసలైన అక్రమార్కుడు" అని వ్యాఖ్యానించారు. మంచి పరి పాలనా దక్షతతో ప్రజలకు విస్తృత ప్రయోజనాలు కల్పిస్తున్నారు కనుకనే, ఈ ప్రభుత్వంలో మీకు మంచి జరిగితేనే ఓటు వేయండని బహిరంగంగా పిలుపిచ్చిన అశేష ప్రజల ఆదరాభిమానాలు దండిగా గల దమ్మున్న నాయకుడు వైయస్ జగన్ అని ఆయన స్పష్టం చేశారు. ఇలా ఓట్లు అడిగే ధైర్యం విపక్షాలకు లేదని లేళ్ళ అప్పిరెడ్డి ఎద్దేవా చేసారు. ఆ మాటకొస్తే అసలు ఒంటరిగా పోటీ చేసే సత్తానే వారికి లేదని స్పష్టం చేశారు. అం దుకే అంతా కలిసి దుష్టచతుష్టయం లా మారి ఎన్నికల సమరానికి సిద్ధమైనట్లు ఆయన చెప్పారు. అయితే గతంలో అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిన నారా చంద్రబాబు నాయుడును మరోసారి నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరని ఆయన స్పష్టం చేసారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని పార్టీ నేతలు, కార్యకర్తలు పూర్తి సమన్వయంతో ఒకటే మాట – ఒకటే బాటగా ముందుకు సాగి రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలారి రోశయ్య, మిర్చియార్డు వైస్ చైర్మన్ షేక్ సుభాని, నవ్యాంధ్ర యమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు, పార్టీ గుంటూరు క్లస్టర్ – 2 అధ్యక్షుడు నూనె ఉమామహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు తెలుగుదేశం పార్టీకి వెన్నెముక



తుళ్ళూరు మేజర్ న్యూస్ : బీసీలు తెలుగుదేశం పార్టీకి వెన్నె ముక లాంటి వారిని తాడికొండ నియో జకవర్గ నాయకులు తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఇం చార్జ్ తెనాలి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు మంగళవారం తుళ్లూరు సాయిబాబా గుడి ప్రాంగణం వద్ద ఏర్పాటుచేసిన జయహో బీసీ కార్యక్రమా నికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలో అణగారిన వర్గాలకు బీసీలకు సముచిత స్థానం కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని అన్నారు పాలక ప్రభుత్వం బీసీలపై ఎస్సీ లపై దాడులు చేస్తున్న విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమనించాలన్నారు ఎన్నో సంక్షేమ పథకాలు ద్వారా అట్టడుగు వర్గాలనకు సామాజిక ఆర్థిక న్యాయం చేకూర్చిన తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు అన్న ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన నుండి నేటి వరకు బీసీల పక్షాన ఉన్నారని గుర్తు చేశారు రాష్ట్రంలో అట్టడుగు వర్గాలపై వైసీపీ ప్రభుత్వం నిరంతరం వేధింపులకు గురిచేస్తుందని దీనిని తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని తెనాలి శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు పలువురు టిడిపి నేతలు బిసి వర్గాలకు చెందిన నేతలు సుదీర్ఘమైన ప్రసంగం చేశారు రాష్ట్రంలో బీసీల పట్ల పాలక పక్షం వ్యవహరిస్తున్న తీరును దుయ్యబట్టారు ఈ కార్యక్రమంలో పలువురు బిసి వర్గాలకు చెందిన నేతలు స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు

# విగ్రహ ప్రతిష్టకు పర్మిషన్ ఇవ్వాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : ఈరోజు గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి ఎద్వచార్వాక యూత్ అసోసియేషన్ క్రిస్టియన్ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ప్రముఖ విద్యావేత్త విద్యాదాత డాక్టర్ పుల్లగూర రంజని బాబు విగ్రహాన్ని గుంటూరు నగరంలో పట్టాపురం కానీ ఎన్జీవో కాలనీ గాని లేక కలెక్టరేట్ పరిధిలో గాని లేక ఏసీ కళాశాల పరిధిలో గాని ప్రతిష్టించేందుకు పర్మిషన్ ఇవ్వవలసిందిగా కోరుతూ డాక్టర్ గొళ్ళమూడి రాజా సుందర బాబు ఆధ్వర్యంలో రిప్రజెంటేషన్ సమర్పించడం జరిగింది. జాయింట్ కలెక్టర్ స్పందించి దానిపై చర్య తీసుకునేందుకు హెచ్ సెక్షన్ వారికి పంపించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోళ్ళమూడి రాజా సుందర బాబు మీడియా తో మాట్లాడుతూ గుంటూరు ఏసీ కళాశాలలో పనిచేస్తూ సోషియాలజీ విభాగానికి అధిపతిగా పనిచేస్తూ కార్డ్స్ సంస్థని స్థాపించి దాని ద్వారా పలు సాంఘిక సేవా కార్యక్రమాలు డాక్టర్ రంజిని బాబు తలపెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేలాది గ్రామాలలో కొన్ని లక్షల మంది విద్యా ర్థులకు పేద విద్యార్థులకు పాఠశాల తదనంతరం ఇంటి వద్దనే కమ్యూనిటీ సెంటర్లో వారికి విద్యను బోధించడం ఆటపాటలు నేర్పటం లాంటివి చేశారు. అంతేకాకుండా జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలో దళిత ఓపెన్ యూనివర్సిటీ, ఫిజి యోథెరపీ కళాశాలలు కూడా నర్సింగ్ కళాశాలలు స్థాపించి లక్షల సంఖ్యలో పేద విద్యార్థులకు విజ య దానం చేశారని, రాజ సుందర్ బాబు తెలిపా రు. చార్వాక యూత్ అధ్యక్షులు చెన్నం డేవిడ్ విలియమ్స్, క్రైస్తవ నాయకులు రాయపూడి మరి దాసు మరియు ఎద్వ అధ్యక్షురాలు బేతపూడి భారతి కార్యదర్శి జాయింట్ కలెక్టర్ గారిని కలి సిన వారిలో ఉన్నారు వారు కూడా మీర్యతో మాట్లాడుతూ విగ్రహ నిర్మాణ కార్యక్రమం ఇప్పటికే చాలా ఆలస్యం అయిందని త్వరితగతిన విగ్రహ ప్రతిష్టకు పర్మిషన్ ఇవ్వాలని వారు జిల్లా జాయింట్ కలెక్టర్ ని కోరారు.

# తగ్గిన వాంతులు విరోచనాలు




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో బీ నగరంలో ప్రస్తుతం వాంతులు , విరోచనాలు తదితర అస్వస్థత లక్షణాలతో వున్నవారి సంఖ్య తగ్గుముఖం పట్టిందని , పూర్తిస్థాయిలో తగ్గేవరకు ప్రత్యేక సర్వే బృందాలు ఇంటింటికి వెళ్ళి ముందస్తు జాగ్రత్త చర్యలు తెలియజెప్పడంతో పాటు , ప్రభుత్వం వారికి అండగా వుంటుందన్న ఆత్మస్థైర్యాన్ని కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాత్రి కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ హాల్ లో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి , నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, ప్రత్యేక అధికారి తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్ తో కలసి వైద్య ఆరోగ్య శాఖ , మున్సిపల , ఇంటింటి సర్వే కోసం ఏర్పాటు చేసిన బృందాల ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వాంతులు , విరోచనాల లక్షణాలు వున్న వారిని గుర్తించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక సర్వే బృందాలు వైద్య ఆరోగ్య శాఖ అందించే కరపత్రాలను , అవసరమైన మందులను పంపిణీ చేయడంతో పాటు అస్వస్థత లక్షణాలతో వున్న వారికి వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అస్వస్థతకు గల కారణాలు ఇప్పటికీ తెలియరాలేదని, త్రాగునీటి శాంపిల్స్ ఫలితాలు రావాల్సి వున్నందున ప్రస్తుతం నగరపాలక సంస్థ ట్యాంకర్ల సరఫరా చేస్తున్న త్రాగునీటిని మాత్రమే కాచి చల్లర్చి త్రాగాలని తెలియజేయాలన్నారు. కొద్ది పాటి అస్వస్థ లక్షణాలున్న ప్రత్యేక మెడికల్ క్యాంపులకు వచ్చి వైద్య సేవలు పొందాలని ప్రజలకు తెలియజెప్పాలని, లక్షణాలను బట్టి స్థానిక ప్రాధమిక వైద్య కేంద్రం , జిల్లా ఆసుపత్రులలో పూర్తిస్థాయి వైద్య సేవలు అందిస్తారాన్ని అవగాహన కల్పించాలన్నారు. సర్వే బృందాల పర్యవేక్షణ అధికారులు క్షేత్రస్థాయిలో గుర్తించిన పాశుధ్యం , మంచినీటి పైప్ లైన్లకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు నగరపాలక సంస్థ అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారన్నారు. సమావేశంలో డి.యంఅండ్ హెచ్ ఓ డా.విజయలక్ష్మీ , జాయింట్ డైరెక్టర్లు డా.టి.రమేష్ , డా.నిర్మలా గ్లోరి , రీజనల్ డైరెక్టర్ శోభారాణి , నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట కృష్ణయ్య , ఎస్.ఈ సుందరరామి రెడ్డి , వైద్యాధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# పవన్ హెలికాప్టర్ ల్యాండింగ్‌కు అనుమతి నిరాకరణ

**భీమవరం పర్యటన వాయిదా**



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జనసేన అధినేత పవన్ కల్యాణ్ భీమవరం పర్యటన వాయిదా పడింది. ఆయన ప్రయాణించే హెలికాప్టర్ ల్యాండింగ్‌కు ఆర్అండ్‌బీ అధికారులు అనుమతి ఇవ్వకపోవడంతో కార్యక్రమాన్ని వాయిదా వేసినట్టు ఆ పార్టీ ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక విష్ణు కాలేజీ ప్రాంగణంలోని హెలిప్యాడ్‌లో పవన్ ప్రయాణించే హెలికాప్టర్ ల్యాండ్ చేసేందుకు అనుమతి కోరితే అధికారులు అభ్యంతరం చెబుతూ నిరాకరించారు. దీని వెనుక అధికార పార్టీ ఒత్తిడి ఉన్నట్టు అర్థమవుతోంది. ఇదే హెలిప్యాడ్‌ను పలువురు ప్రముఖులు భీమవరం పర్యటనకు వచ్చినప్పుడు వినియోగించారు. ఇప్పుడు పవన్ విషయంలో అభ్యంతరాలు చూడటం విచిత్రంగా ఉంది. ఇదే తరహాలో అమలాపురంలోనూ ఆర్అండ్‌బీ అధికారులు అనుమతుల విషయంలో అడ్డంకులు సృష్టిస్తున్నారు. అధికార యంత్రాంగాన్ని రాజకీయ కక్ష సాధింపునకు వాడుకోవడాన్ని ఖండిస్తున్నాం" అని ప్రకటనలో పేర్కొన్నారు.

# స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు పై హర్షం వ్యక్తం చేసిన పారేపల్లి మహేష్



మంగళగిరి మేజర్ న్యూస్: స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి జగన్ కి గుంటూరు జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మంగళగిరి శర్రఫ్ బజార్ వద్ద మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పారేపల్లి మాట్లాడుతూ స్వర్ణకారులు వృత్తి కోల్పోయి అప్పుల పాలై చాలామంది ఆత్మహత్య చేసుకున్న ఈ తరుణంలో స్వర్ణకారుల సమస్యలపై గత కొన్నేళ్లుగా పోరాటం చేస్తూ చివరికి నిరాహార దీక్షలు చేసిన కూడా గత ప్రభుత్వాలు స్పందించలేదని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఈ విషయంపై స్పందించి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం తద్వారా స్వర్ణకారుల జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. ఈ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన ఎంపీ విజయసాయి రెడ్డి కి, ఎమ్మెల్సీ హనుమంతరావుకి, మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జి గంజి చిరంజీవి కి, మాజీ శాసన సభ్యురాలు కాండ్రు కమల కి, చిల్లపల్లి మోహన్ రావు కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వర్ణకా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొల్లి గిరి, మంగళగిరి నియోజకవర్గ వైసిపి అధ్యక్షులు ఆకురాతి రాజేష్, స్వర్ణకార సంఘం మంగళగిరి ఉపాధ్యక్షులు మండ్రు సత్యనారాయణ, దామర్ల నారాయణ, ఎర్రాకుల సురేష్, ఎస్ కే శీను, నరేంద్ర, యోగి, మునగపాటి రఘు, నందం శివాజీ, ఇబ్రహీం, మంగళగిరి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం జాయింట్ సెక్రటరీ తిరువీధుల కిరణ్, స్వర్ణకార వృత్తిదారులు పాల్గొన్నారు.

# ఆసరా పంపిణీ ప్రభుత్వ కార్యక్రమమా! వైసీపీ ఎన్నికల ప్రచార సభా?



పొన్నూరు మేజర్ న్యూస్ : స్థానిక ఎమ్మెల్యే కిలారి రోశయ్య నిబంధనలు అతిక్రమిస్తున్నారని తెలుగు దేశం పార్టీ నాయకులు ఆరోపించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈరోజు జరిగిన ఆసరా సభలో వైసీపీ నాయకులు ఉమారెడ్డి వెంకటరమణ ఎన్ని కల ప్రచారంపై అభ్యంతరం ప్రభుత్వానికి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నామన్నారు పొన్నూరు పట్టణంలో మంగళవారం జరిగిన ఆసరా (డ్వాక్రా రుణమాఫీ) చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నిబంధనలకు తూట్లు పొడిచిన కిలారి వెంకట రోశయ్య ప్రోటోకాల్ ను అపహాస్యం చేశారన్నారు. ఆసరా చెక్కుల పపిణి కార్యక్రమం అధికారిక కార్య క్రమమా, లేక వైయస్సార్ పార్టీ కార్యక్రామమా, వేధికను చూస్తువుంటే వైఎస్ఆర్సిపి పార్టీ కార్య క్రమము లాగా వుందన్నారు. శాసనసభ్యునిగా రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన కిలారి రోశయ్య, సదురు ప్రోటోకాల్ ఉల్లంఘి0చటం అంటే డా.బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగన్ని ఉల్లంఘించటమే నని వారు పేర్కొన్నారు. అసలు ఉమ్మారెడ్డి వెంకటరమణను వైసీపీ పార్టీ ఎంపీ అభ్యర్థిగా మాత్రమే నని ఎంపీ కాదని వారు పేర్కొన్నారు. ఆసరా చెక్కుల పపిణి కార్యక్రమానికి ఉమ్మారెడ్డి వెంకటరమణ కు ఏమి అయిన సంభంధం వుందని వారు ప్రశ్నించారు.అధికారుల సమక్షంలోనే ప్రోటోకాల్ ఉల్ల%శీ%ఘన జరిగిందని, ఎంపీ గల్లా జయదేవ్ కు ఎందుకు ఆహ్వానం పంపలేదని వారు నిలదీశారు.ఆసరా పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వేదిక మీద ఏ ఒక్క అధికారి లేకపోవడం ప్రజాస్వామ్యానికి వైసీపీ నాయకులు తూట్లు పొడవటమే నన్నారు.ప్రోటోకాల్ ఉల్లంఘన చేసినందుకుకిలారి వెంకట రోశయ్య మరియు సంభదిత ఆధికారులపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని ప్రభుత్వ కార్యక్రమాలను వైఎస్ఆర్సిపి పార్టీ కార్యక్రమంగా చేస్తూవుంటే రాబోయే ఎన్నికలో ప్రజలు మిమ్మల్ని ఇంటికి పంపిం చటానికి సిద్ధం గా వున్నారని వారు హెచ్చరించారు .పొన్నూరు పట్టణ ంలోని పొన్నూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావే శంలో ఏ అధికారం లేనటువంటి కోటా శ్రీనివాసరావుని దయాస్ మీద కూర్చోబెట్టడం ప్రోటోకాల్ ఉల్లఘిం చటమే , వీరిపై కలెక్టర్ మరియు ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేస్తా మని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో పొన్నూరు నియెజికవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ మాదాల వెంకటేశ్వర రావు, పొన్నూ రు పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్ మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడిబాబురావు ,గుంటూరు పార్లమెంట్ రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, పొన్నూరు నియోజ కవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫైరోజ్ ఖాన్ ,పొన్నూరు నియెజికవర్గ యస్. సి సెల్ అధ్యక్షులు ఎద్దు సోంబాబు, షేక్ బాజి సాహెబ్, తానికొండ లక్ష్మీనారాయణ,షేక్ మోహిద్దీన్( లాడిన్),నిమ్మగడ్డ వెంకట ధర్మారావు, అమ్మిశెట్టి వీరబాబు,షేక్ శిలార్ బాషా,యణం వేణు, తోట రాధాకృష్ణ, బోడి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పాల ఉత్పత్తి కేంద్రము పై విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ అధికారుల దాడి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : "బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామములో పాలు కల్తీ చేసి అమ్ముచున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ", విజిలెన్స్ అధికారులు మంగళవారం బాపట్ల జిల్లాలో పాల కేంద్రాలపై దాడులు నిర్వహించి కల్తీ పాలను పట్టుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు గుంటూరు రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ ఎస్.పి. కె.ఈశ్వరరావు పర్యవేక్షణలో రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ అధికారులు, బాపట్ల ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామములో మలిరెడ్డి శామ్యూల్ రెడ్డి ఇంట్లో తనిఖీలు జరిపారు. విచారణ చేయగా అత౯ను, అతని సహాయ కుడు మంద శంకరయ్య తో కలసి ప్రతిరోజు రైతులు నుండి 800 లీటర్ల పైగా పాలును సేకరించి సంతమాగులూరు వల్లభ మిల్క్ డైరీ ,కొమ్మలపాడు గ్రామం లోని మస్కట్ డైరీ లకు పాలు సప్లయ్ చేస్తున్నట్లు, గుర్తించారు. వెన్న శాతం అధికంగా ఉన్న పాలకు అధిక రేటు వస్తుండటం తో, ఇంకా ఎక్కువ డబ్బు సంపాంధించాలన్న దురుద్దేశ్యం తో పాలలో సన్ ఫ్లవర్ ఆయిల్ మరియు కొంత పౌడర్ కలిపి ఎలెక్ట్రికల్ బ్లెండర్ తో మిక్సింగ్ చేసి వచ్చిన ద్రావణమును "13 లీటర్ల పాలు కి , 6 లీటర్ల ద్రావణం" కలుపుచున్నట్లు, తెలుసుకున్నారు దీనివల్ల పాల పరిమాణం పెరగడంతో పాటు వెన్న శాతం పెరుగుతుందని అధికారుల విచారణలో వెల్లడింది. . ప్రతిరోజూ 800 లీటర్ల వరకు అమ్ముచున్న పాల లో ఈ ద్రావణాన్ని కలిపి అధిక రేటుకు అమ్ముచున్నాడు.. అంతట అధికారులు సదరు ఇంటిలో ఉన్న రిఫైండ్ ఆయిల్ ప్యాకెట్లు 59, వాడిన ఆయిల్ ఖాళీ కవర్లు 96, ఎలెక్ట్రికల్ బ్లెండర్ (ఇంస్టా కంపెనీ ) కల్తీ ద్రావణము 20 లీటర్ల (కాన్లోనుండి), ఎస్ ఎన్ ఎఫ్ పౌడర్ 5 కేజిలు స్వాధీన పరుచుకొన్నారు. తదుపరి బాపట్ల ఫుడ్ సేఫ్టీ అధికారి మూడు రకాల శాంపిల్స్ 1. కల్తీ పాలు, 2. ద్రావణము, 3. ఎస్ ఎన్ ఎఫ్ పౌడర్ నుండి సేకరించి స్టేట్ ఫుడ్ లాబరేటరీ, నాచారము, హైదరాబాద్ కు పంపిస్తామని చెప్పారు. నకిలీ పాలు తయారు చేసి విక్రయించుచున్న శామ్యూల్ రెడ్డి, సహాయ కుడుశంకరయ్య పై సంతమాగులూరు పోలీసు స్టేషన్ లో క్రిమినల్ కేస్ నమోదు చేశారు,. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ ఇన్స్పెక్టర్ ఏ. శ్రీహరి రావు, బాపట్ల ఫుడ్ సేఫ్టీ అధికారి మరియు ఇతర సిబ్బంది పాల్గొనినారు.

# మత్స్యకారులను మోసం చేసిన జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెబుదాం




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం పోలాటి తిప్ప పంచాయితీలో సర్పంచ్ మోకా రాజు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి కొల్లు నీలిమ ఇంటింటికి బాబు షురిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలు పంపిణీ చేస్తూ పథకాల పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో కొల్లు నీలిమ మాట్లాడుతూ నిజమైన మత్స్యకారుడికి జగన్ ప్రభుత్వంలో కలిగిన లబ్ది శూన్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులను తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తుంది. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంవచ్చి 58 నెలలు కావస్తోంది ఇంతవరకు మత్స్యకారులకు ఆయన చేసిందేంటో ప్రజలకు చెప్పాలి అన్నారు. కేవలం మాటలు చెప్పి, కాగితాలు చూపడం తప్ప మత్స్యకారులకు జగన్ ప్రభుత్వం వల్ల ఒరిగిందేమి లేదని కొల్లు నీలిమ ఎద్దేవా చేశారు. పోలాటతిప్ప గ్రామంలో ప్రజలు కోరుకున్న విధంగా రేపు తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పోలాటి తిప్ప గ్రామంలో మంచినీటికి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు అధికారంలోకి రాగానే బందర్ నుండి పైప్లైన్ వేసి ఇంటింటికి మంచినీటి పంపు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం అన్నారు. పేద ప్రజలకు మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇచ్చి ఇల్లు నిర్మిస్తాం అన్నారు. బందరు కోట నుండి గరాల దిబ్బ మీదుగా పోలాటి తిప్పకు రోడ్డు, వంతెన వేయాలని ఎప్పటినుంచో ప్రజలు కోరుకుంటున్నారు అని అధికారంలోకి రాగానే ఈ సమస్యను పరిష్కరిస్తాం అన్నారు. మత్స్యకారులను మోసం చేసిన ప్రభుత్వానికి బుద్ధి చెబుదాం మత్స్యకారులకు మంచి చేసే ప్రభుత్వాన్ని తెచ్చుకుందాం సమస్యలు పరిష్కరించుకొని అభివృద్ధి చెందుదామని కొల్లు నీలిమ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలాటి తిప్ప సర్పంచ్ మోకారాజు, మాజీ జెడ్పిటిసి లంకే నారాయణ ప్రసాదు క్లస్టర్ ఇంచార్జ్ వక్కపట్ల శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షుడు మోకా నాగ నిర్మల రావు, యూనిట్ ఇంచార్జ్ ఒడుగు పద్మరాజు మాజీ కౌన్సిలర్ బొడ్డు శీను డివిజన్, మాజీ జిల్లా మస్త్యకార అధ్యక్షులు కోక్కిలిగడ్డ నాగ రమేష్, డివిజన్ ఇంచార్జ్ తిరుమని నారాయణ, వాటపల్లి రమేష్, తిరుమని భగవాన్ మోకా అప్పారావు, వాటపల్లి రాము, చిప్పల వీర్రాజు, పామర్తి లక్ష్మణ, సునుపుడి ఖాదర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అగ్ని ప్రమాద బాధితులకు పలువురు దాతలు సాయం అందించి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. సోమవారం పంచాయితీ పరిధిలోని వసుమట్ల కాలనీలో విద్యుత్ షాట్ సర్కీట్ కారణంగా పొనుగుపాటి వీర రాఘవులు, పొనుగుపాటి ఏడుకొండలకు సంబంధించిన గృహాలు పూర్తిగా అగ్నికి ఆహుతి కావడంతో విషయం తెలుసుకున్న శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు బాధితులను పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఆయన వెంట పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, వైస్ ఎం.పి.పి పులిగడ్డ పిచ్చేశ్వరరావు, పులిగడ్డ ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావులతో పాటు పలువురు పాల్గొన్నారు. జనసేన నాయకులు, అక్షయ డెవలపర్స్ అధినేత మాదివాడ వెంకటకృష్ణ అగ్ని ప్రమాధ బాధితులను పరామర్శించి 10 వేల రూపాయలు, ఇటివల మరణించి ఆరిగ సువర్ణరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సాయంగా 5 వేల రూపాయలను ఆర్థిక సాయం అందించి మీకు అండగా మేము ఉన్నామని భరోసా కల్పించారు. జనసేన నాయకులు ప్రముఖ కాంట్రాక్టర్ విక్కుర్తి శ్రీనివాస్ తరుపున వారి సొదరుడు విక్కుర్తి రాంబాబు అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించి 10 వేల రూపాయలను ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష్యులు గుడివాక శేషుబాబు, ఎం.పి.టి.సి సభ్యులు బొప్పన బాణు, పులిగడ్డ గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు మండలి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. శ్రీరామ వెల్ఫేర్ సోసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించి ప్రమాదనంలో అగ్నికి ఆహుతి అయిన రెండు కుటుంబాల వారికి ఒకొక్కరికి 5 వేల రూపాయల చొప్పున మొత్తం 10 వేల రూపాయలను అందచేశారు. ఈ కార్యక్రమంలో వైస్.ఎం.పి.పి పులిగడ్డ పిచ్చేశ్వరరావు, తోట నరసింహా నాయుడు, కోన శ్రీమన్నారాయణ, పాస్టర్ కర్రా రవి, కట్టా ఏడుకొండలతో పాటు సోసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో 5 లక్షల ఆస్తి నష్టం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** విద్యుత్ షార్ట్ సర్కిట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు గృహాలు పూర్తిగా కాలిపోగా 5 లక్షల రూపాయలు నష్టం వాటిలినట్లు స్టేషన్ ఫైర్ అధికారి పి. ఎస్.వి.వి ప్రసాద్ మంగళవారం తెలిపారు. సోమవారం రాత్రి అవనిగడ్డ సివారు వసుమట్ల కాలనీలో విద్యుత్ షార్ట్ సర్కిట్ కారణంగా రెండు పూరిళ్ళు అగ్నికి ఆహుతి అయ్యాయని ఇరు కుటుంబాల సభ్యులు కట్టుబట్టలతో మిగిలారని, అయితే చుట్ట పక్కలకు మంటలు ఎగబాగకుండా అదుపు చేయడం జరిగిందన్నారు. ఈ అగ్ని ప్రమాదంలో పొనుగుమాటి వీరరాఘవులు, పొనుగుమాటి ఏడుకొండలకు చెందిన గృహాలు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయన్నారు.

## రైతు ప్రముఖుడు, ల్యాండ్ లార్డ్ గోపాలకృష్ణయ్య కన్నుమూత



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివిసీమ రైతు ప్రముఖుడు ల్యాండ్ లార్డ్ కమ్మిలి గోపాలకృష్ణయ్య (85) మంగళవారం ఉదయం అవనిగడ్డలోని స్వగృహంలో కన్ను మూశారు. గోపాలకృష్ణయ్య పలు సేవా సంస్థలతో అనుబంధం ఉండి స్వచ్ఛందంగా సేవలందించారు. అవనిగడ్డ శిశు విద్యామందిరం, గీతా మందిరం అభివృద్ధి కమిటీ సభ్యులుగా గోపాలకృష్ణ వ్యవహరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం నిర్మాణ కమిటీ సభ్యులుగా వ్యవహరించి త్వరితగతిన నిర్మాణానికి విరాళాలు సేకరించడంలో ప్రముఖ పాత్ర వహించారు. ఆయన మృతదేహాన్ని శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల రైతు విభాగ ఇన్‌చార్జ్ కడవకొల్లు నరసింహరావులతో పాటు పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు తదితరులు సందర్శించి సంతాపం వ్యక్త పరిచి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతి చెందిన గోపాలకృష్ణయ్యకు భార్య, ఐదుగురు కుమార్తెలు ఉండగా ఇరువురు కుమార్తెలు అమెరికా నుండి రావలసిన ఉన్నందున గురువారం అంత్యక్రియలు నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** భారతీయ స్టేట్ బ్యాంక్ ఆద్వర్యంలో మచిలీపట్నం రిజనల్ మేనేజర్ నాబార్డ్ వారి సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాజమహేంద్రవరం కళాజాత వీధి నాటకం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మండల పరిధిలోని పులిగడ్డ పాతకోటలో భారతీయ స్టేట్ బ్యాంక్స్ స్కీమ్స్‌పై ప్రధానమంత్రి జీవన జ్యోతి యోజన పథకం, ప్రధానమంత్రి సురక్ష, అటల్ ఫించన్ యోచన పథకం, జనరల్ ఇన్సూరెన్స్, బ్యాంకులలో ఫిక్స్‌డిపాజిట్లు, రికరింక్ డిపాజిట్లు, హౌసింగ్ లోన్లు, గోల్డ్, ముద్ర లోన్లు, రైతులకు పంట ఋణాలు, డ్వాక్రా ఋణాలు, వెహికల్స్ లోన్, స్వయం సిద్ద లోన్స్, సైబర్ క్రైమ్స్ అనగా సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఏ విధంగా ఉండాలి పలు విషయాలపై అవగాహన కల్గించారు. వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికి చెప్పకూడదని ప్రతి ఒక్కరూ ఎటిఎం కార్డు, ప్రత్యేక యాప్ వాడాలని దీని ద్వారా నగదును పంపించుకోనుట, ఖాతాలో నిల్వను కూడా చూసుకోవచ్చని అవగాహన కల్గించారు. కళాకారులు విభూతి శివశంకర్, యడవల్లి కాళహస్తిలు అవగాహన కల్గించారు. ఈ కార్యక్రమానికి బ్రాంచ్ మేనేజర్ శివకృష్ణ, గ్రామ సర్పంచ్ ఫీల్డ్ అధికారి, గ్రామ పెద్దలు, రైతులు, డ్వాక్రా మహిళలు తదితరలు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకోవడంపై అవగాహన



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** ఓటర్లకు అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదేశాల మేరకు ఎన్నికల విభాగం మచిలీపట్నం కలెక్టరేట్ ఆవరణలో నమూనా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా యువ ఓటర్లు తొలిసారి ఓటు వేసే వారికి ఓటు హక్కు వినియోగించుకోవడం, పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటుచేసిన సౌకర్యాలు, ఓటర్ల జాబితాలో తమ పేర్లు పరిశీలించుకోవడం తదితర విషయాల పట్ల అవగాహన కల్పించడం జరుగుతున్నది. ఇందులో భాగంగా మంగళవారం కలెక్టరేట్ లోని నమూనా పోలింగ్ కేంద్రాన్ని స్థానిక నోబుల్ కళాశాల విద్యార్థులు సందర్శించారు. నమూనా పోలింగ్ కేంద్రంలోని సిబ్బంది అనిత విద్యార్థులకు ఈవీఎంల ద్వారా ఓటు వేసే విధానం పట్ల అవగాహన కల్పించారు.

## రాష్ట్రంలో ఇప్పటివరకు జనసేన టీడీపీ అభ్యర్థుల ఖరారు జరగలేదు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన టిడిపిపొత్తు తదితర అంశాలపై జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ "బండి రామకృష్ణ" స్పందించారు. జనసేన పార్టీ రాష్ట్ర సమాచారం మేరకు రాష్ట్రంలో ఇప్పటివరకు జనసేన టిడిపి అభ్యర్థుల ఖరారు జరగలేదని అన్నారు. సోషల్ మీడియా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే కథనాలన్ని ఊహాజనితాలేనని అభ్యర్థుల విషయంలో పార్టీల అధ్యక్షులు ఉమ్మడిగా కలిసి ప్రకటిస్తారని తెలిపారు. ఇరుపార్టీల నాయకులు సమన్వయం పాటించి ముందుకెళ్లాలని జనసేన టిడిపి పొత్తును విచ్ఛిన్నం చేయడానికి దుష్ట శక్తులు దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. జనసేన టిడిపి శ్రేణులు ఐక్యంగా ఉండి దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని జనసేన టిడిపి అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు అభ్యర్థులను ప్రకటిస్తారని జనసేన టిడిపి శ్రేణులు సమన్వయంతో ప్రజల్లోకి వెళ్లి 2024లో జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగరఅధ్యక్షులు గడ్డంరాజు, మండలపార్టీఅధ్యక్షులు గల్లా తిమోతి, యూత్ వింగ్ అధ్యక్షులు కూనపురెడ్డి ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్, జనసేన పార్టీ నాయకులుడివిజన్ ఇంచార్జ్, కర్రీమహేష్, వడ్డీ చిరంజీవి, శాయనశివ, మోకారవి,బీరం సుదర్శన్, కొక్కులక్ష్మణ తోటభాస్కర్, ఉడుములబుజ్జి, ఈవనమణిబాబు, జొన్నల లోకేశ్వరరావు, దివిమహేష్,గమిడివిజయబాబు, జొన్నల వీరబ్రహ్మేంద్రరావు, జహీర్ విజయ్ భాస్కర్, కొండిశెట్టి హర్ష, లోకేష్ సాయి, రామ్ జ్యోతి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంను నిత్యం కొనసాగించాలి




**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** రక్తదానం చేయడం వల్ల ఇతరుల ప్రాణాలు కాపాడిన వారుగా వుంటారని, అందువల్ల దానిని ఒక వ్యసనంగా అలవాటు చేసుకోవాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి పిలుపునిచ్చారు. మంగళవారం కృష్ణా విశ్వవిద్యాలయ ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, రెడ్ క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ కృష్ణా విశ్వవిద్యాలయం లో నిరంతరం రక్త దాన కార్యక్రమాలు నిర్వహించటం చాలా గర్వంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఏ ఇతర విశ్వవిద్యాలయ లో ఇలాంటి సేవా కార్యక్రమాలు తాను చూడలేదన్నారు. ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు రక్త దానం పై అవగాహన కల్పించడం ద్వారా ఎక్కువ మంది విద్యార్థులు ముందుకు వచ్చేలా చూడాలి అని పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో 40 యూనిట్ల రక్తం ను సేకరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా పి వీర బ్రహ్మచారి, రెడ్ క్రాస్ కార్యదర్శి శంకర్ నాథ్, కోశాధికారి బాలాజీ, అసోసియేట్ ఎన్ సి సి అధికారి డా రామశేకర్ రెడ్డి, రెడ్ క్రాస్ వైద్యులు డా హానుమంతయ్య, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారి రవి తదితరులు పాల్గొన్నారు.

# 16న జరిగే నిరసనలో పెద్ద ఎత్తున పాల్గొనాలి



**గన్నవరం, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్ :** కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలు, మతతత్వ ధోరణులకు నిరసనగా ఫిబ్రవరి 16న జరుగుతున్న దేశవ్యాప్త కార్మికుల ఆందోళనలో భాగంగా జరిగే గ్రామీణ భారత్ నిరసనలలో రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు వందలాదిగా పాల్గొనాలని పలు ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో మంగళవారం ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఐలు నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సిఐటియు జిల్లా కార్యదర్శి కళ్ళం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ. .కేంద్ర, రాష్ట్ర వైసిపి ప్రభుత్వ కార్మిక, ఉద్యోగి వ్యతిరేక విధానాలను కూడా సహించబోమని ఎలుగెత్తి చాటాలన్నారు. నిరసన కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులను ప్రజలను భాగస్వాములు చేసి ప్రభుత్వ వైఖరిని ఎండ కట్టాలన్నారు. పోరాటాలు చేయకుండా సమస్యలు పరిష్కారం అయ్యే పరిస్థితి దేశంలో లేదన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కామల ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతాంగం ఎదురుకుంటున్న సమస్యలను వివరించారు. ఆర్బికెలకు ధాన్యం తోలిన ఇంతవరకు డబ్బులు పడక ఫీవర్ ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. కమిషన్ వ్యాపారులను ఆశ్రయించి తక్కువ ధరలకు ధాన్యం విక్రయించుకోవాల్సి వస్తుందని చెప్పారు. ఈ క్రమంలో ప్రభుత్వ అధికారులకు వ్యతిరేకంగా అందరూ ఏకం కావాలన్నారు. 16వ తేదీన జరిగే నిరసనలు రైతులు, కౌలుదారులు పెద్ద ఎత్తున పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. టి.ఎన్. టి.యు. సి రాష్ట్ర నాయకులు దొంతు చిన్నా మాట్లాడుతూ.. భారత రాజ్యాంగాన్ని అందులో పొందుపరిచిన లౌకికవాదాన్ని తారుమారు చేస్తూ హిందూ రాజ్యస్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన ఎజెండాను బీజేపీ ముందుకు తీసుకెళ్తుందన్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, పేదరికం, ఆకలి మొదలైన కీలక అంశాలను ప్రజల దృష్టి నుండి మరల్చడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని మతతత్వ శక్తులు ఇప్పుడు రామాలయ ప్రారంభోత్సవం, అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని ముందుకు తెచ్చాయన్నారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలోని ఏ ఒక్క కార్మికులు, ఉద్యోగుల సమస్యను పరిష్కరించడంలేదని, 50 లక్షల మందికి పైగా పనిచేసే షెడ్యూల్డ్ పరిశ్రమలు,సంస్థలలో పనిచేసే కార్మికులకు వేతనాలను సవరించడం లేదని మండిపడ్డారు. కార్మికుల సమస్యలపై చేస్తున్న ఆందోళనలను అణిచివేస్తున్నారు. కార్మికుల వేతనాలు, ఉద్యోగభద్రత, సామాజిక భద్రతలను పట్టించు కోవడం లేదని కాంట్రాక్ట్ కార్మిక వ్యవస్థను రద్దు చేయాలన్న కోరికకు విలువ ఇవ్వడంలేదన్నారు. బిజెపి వైసిపి విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా పోరాటాల్లోకి వస్తున్నారని చెప్పారు. ఏపీ రైతు సంఘం గన్నవరం మండల కార్యదర్శి సూరగాని సాంబశివరావు, ఏఐటియుసి నాయకులు కాట్రగడ్డ జోషి, టిఎన్.టి.యు.సి నాయకులు నాగ ప్రసాద్, కౌలు రైతు సంఘం నాయకులు శ్రీనివాసరావు, మోటార్ వర్కర్స్ యూనియన్ నూతక్కి మోహన్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆంజనేయులు పాల్గొన్నారు.

## గన్నవరంలో బైక్ దొంగ అరెస్ట్



**గన్నవరం, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్ :** గన్నవరంలో వరుసగా బైకులను దొంగిలిస్తున్న వ్యక్తిని మంగళవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఎస్పీ నయీం అస్మీ ఆదేశాల మేరకు డీఎస్పీ జై సూర్య ఆధ్వర్యంలో పోలీసులు వివిధ బృందాలుగా విడిపోయి నిందితుడి కోసం అన్ని కోణాల్లో గాలించారు. నిందితుడిని పెనుమచ్చ గ్రామానికి చెందిన పెద్దపూడి గోపయ్య అలియాస్ గోపిగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

## అగ్రిగోల్డ్ బాధితుల న్యాయ పోరాట దీక్షను జయప్రదం చేయండి




**పెడన మేజర్ న్యూస్ :** వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చి నేటి వరకు బాధితుల వైపు కన్నెత్తి కూడా చూడపోవటంతో ఈనెల 15వ తారీఖున విజయవాడ ధర్నా చౌక్ లో అగ్రిగోల్డ్ బాధితుల న్యాయ పోరాట దీక్షను విజయవంతం చేయాలని బాధితుల అధ్యక్షుడు కాకర్ల కోటయ్య అన్నారు. ఈ మేరకు అగ్రిగోల్డ్ ఏజెంట్ల సమావేశం స్థానిక ఒకటో వార్డులో పెరిశెట్టి గోవర్ధన్ రావు ఇంటి వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా అగ్రిగోల్డ్ బాధితుల కన్నీళ్లు తుడిచే నాధుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అగ్రిగోల్డ్ బాధితులకు తొలివిడతగా కొంత నిధులను విడుదల చేసి ఆరు నెలలలో పూర్తిగా వారి సమస్యలు పరిష్కరిస్తానన్న ముఖ్యమంత్రి నేటి వరకు తమ వైపు కన్నెత్తి కూడా చూడలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనివల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని వారి కుటుంబాలు రోడ్డున పడిన ప్రభుత్వం పట్టించుకోవటం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్థసారధి, గగన్, వాసు, శ్రీనివాస్, నాగరాజు,కట్టా హేమ సుందరావు, తదితరులు ఉన్నారు.

## 16న జరిగే బంద్‌ను జయప్రదం చేయండి



**చందర్లపాడు, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్ :**మండల కేంద్రంలో ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బందు, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణ చేశారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచకుండా మోసం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్లకు కారు చౌకగా కట్టబెడుతుందని అన్నారు. రైతులు పోరాడి సాధించుకున్న మూడు వ్యవసాయ చట్టాల రద్దును కాదని దొడ్డిదారిన వ్యవసాయ రంగంలో కూడా కార్పొరేట్ల జోక్యం పెంచడానికి మోడీ ప్రభుత్వం చూస్తుందని అన్నారు.స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని,రైతుల రుణాలు మాఫీ చేయాలని,నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి.రైతు ప్రయోజనాలకు అనుగుణంగా సమగ్ర పంటల భీమ పథకం పెట్టాలని, సాగులో ఉన్న కౌలు రైతులకే నష్టపరిహారం బీమా సౌకర్యం ఇవ్వాలని డిమాండ్స్ తో ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బందును జయప్రదం చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు జి ఏడుకొండలు, ఎస్ లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి షేక్ హుస్సేన్, షేక్ వద్దండు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు తోట రామారావు, రైతు సంఘం నాయకులు నల్లాని శ్రీను, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 13 మేజర్ న్యూస్:** చిల్లకల్లు జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు సందర్భంగాగూడ్స్,ట్రక్,టాక్సీ, ఆటో రిక్షా డ్రైవర్లకు జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు నేషనల్ హైవే పై జిఎంఆర్ టోల్ ప్లాజా వద్ద మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ యంవిఐ యం రవికుమార్, జియంఆర్ టోల్ ప్లాజా సిబ్బంది సంయుక్తంగా డ్రైవర్లకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. అనంతరం డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా కళ్ళ జోళ్ళను అందించారు. ఈ సందర్భంగా యంవిఐ యం.రవి కుమార్ మాట్లాడుతూ రాత్రి పూట నడిపే డ్రైవర్లు ఎదుటి వారిని ఇబ్బందులు పడకుండా హెడ్ లైట్ లను డిమ్మ్, డిపులను తప్పని సరిగా ఉపయోగించాలని. వాహనాలను మద్యం సేవించి నడపవద్దని, గూడ్స్,ఆటోలో పరిమితికి మించి ఓవర్ లోడ్ తో ప్రయాణం చేయవద్దని, ఓవర్ లోడ్ ప్రయాణం చేసిన వాహనానికి ప్రమాదం జరిగినట్లైతే ఏ ఒక్కరికి ప్రమాద భీమా వర్తించదని ప్రభుత్వ పథకాలు ఏ ఒక్కటి వర్తించవని, వాహనదారులు రూల్స్ పాటిస్తూ సురక్షిత ప్రయాణం కొనసాగించాలని డ్రైవర్లకు రోడ్డు భద్రత పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ యూనిట్ కార్యాలయం సిబ్బంది అలం, విజయ భాస్కర్, జియంఆర్ సిబ్బంది వాహనాల డ్రైవర్లు పాల్గొన్నారు.

## మామిడి వాసుదేవరావు కన్నుమూత



**పెడన, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ పెడన పట్టణ అధ్యక్షులు మామిడి వాసుదేవ రావు మృతి చెందారు ఈ మేరకు ఆయన మృతదేహానికి ప్రస్తుత పట్టణ అధ్యక్షులైన మామిడి గుప్తా భారతీయ జనతా పార్టీ పెడన నియోజకవర్గ నాయకులు కృష్ణా జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులు కలిసి మామిడి వాసుదేవరావు పార్థివ దేహానికి పార్టీ జెండాను కప్పి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా పార్టీ కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారని తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కృష్ణా జిల్లా జనరల్ సెక్రెటరీ పుప్పాల రామాంజనేయులు, జిల్లా సెక్రటరీ గాజుల సిద్ధార్థ, పెడన నియోజకవర్గ కన్వీనర్ పడవల కొండలరావు, బంటుమిల్లి మండల అధ్యక్షులు బండ్రెడ్డి ఆంజనేయులు, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రత్తిపాటి వెంకటరమణ, మాజీ పట్టణ అధ్యక్షులు పిచ్చుక శంకర్, పట్టణ జిల్లా పట్టణ ప్రధాన కార్యదర్శి ఆర్కే గుప్త,, పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ కట్టా జ్యోతిరావు, ఇంకా అనేకమంది నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## 16వ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

**నందిగామ, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్:** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు మంగళవారం 16వవార్డులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూచంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయము,అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడి వల్లనే రాష్ట్రం అభివృద్ధి జరిగింది.ఒక్క సారి ఛాన్స్ అంటూ ప్రజలను నమ్మించి గత అసెంబ్లీ ఎన్నికల్లో జగన్మోహన్రెడ్డి ప్రజలను మోసం చేసి ఓట్లు పొందారు.అర్హులైన వారికి ఫించన్లు అందించకుండా చిన్నపాటి కారణాలు చూపించి ఫించన్లు, ప్రభుత్వ పథకాలు ఇవ్వడం లేదు.రాజధాని అమరావతిని అభివృద్ధి చేయకుండా రాజధాని లేని రాష్ట్రంగా చేశారు.వచ్చే ఎన్నికల్లో టీడీపీ జనసేన పార్టీ అభ్యర్థులను గెలిపించుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు.జగన్మోహన్రెడ్డిని ముఖ్యమంత్రి పదవి నుంచి దింపడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారు.ఎన్నికల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నామని, టిడిపి అభ్యర్థులను ప్రజలు గెలిపిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఏచూరి రాము పట్టణ ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శాఖమూరి స్వర్ణలత, పట్టణ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ కత్తు రోజుల శ్రీనివాస్ చారి, సీనియర్ నాయకులు శాఖమూరి వంశీధర్, వడ్డెల్లి సాంబశివరావు, షేక్ కాజా, పట్టణ ఉపాధ్యక్షుడు కుప్పాకుల శ్రీనివాసరావు,రంగిశెట్టి హుస్సేన్ రావు, కామా బాబురావు, గుడారి రామకృష్ణ, ఎరగని కోటేశ్వరమ్మ, పాల్గొన్నారు.

## ఉమ్మడి కృష్ణా జిల్లా స్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన గుడివాడ ఫిట్ జోన్ బిల్డర్ దిలీప్

**గుడివాడ, మేజర్ న్యూస్:** ఉమ్మడి కృష్ణ బాడీ బిల్డింగ్, ఫిట్నెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల స్థాయి బాడీ బిల్డింగ్ అండ్ ఫిజికల్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ – 2024 పోటీల్లో, 70 కిలోల శరీర బరువు విభాగంలో పాల్గొన్న గుడివాడ ఫిట్ జోన్ బిల్డర్ ఎస్. దిలీప్ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకంతో పాటు కేంద్ర ప్రభుత్వ నెహ్రూ యువ కేంద్రం సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఏలూరు రోడ్డులోని ఫిట్ జోన్ కార్యాలయంలో పతక గ్రహీత దిలీప్ ను కోచ్ మహమ్మద్ సైదా, టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, వైసిపి కృష్ణాజిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ మలి రెడ్డి రవి, ఫిట్ జోన్ సభ్యులు మంగళవారం అభినందించారు. ప్రతిష్టాత్మకమైన జేఎన్టీయూ యూనివర్సిటీ స్థాయిలో ఇటీవల జరిగిన బాడీ బిల్డింగ్ పోటీల్లోనూ దిలీప్ ప్రథమ స్థానంలో నిలవడంతోపాటు ఓవరాల్ ఛాంపియన్ షిప్ గెలుచుకోవడం అభినందనీయమని మాగంటి శ్రీనివాస్, మలిరెడ్డి రవి కొనియాడారు. ఇదే ఉత్సాహంతో రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీల్లో కూడా దిలీప్ ప్రతిభ చూపాలని కోచ్ మహమ్మద్ సైదా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిమ్ సభ్యులు సురేష్, తదితరులు పాల్గొన్నారు.